www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
31.01.2024
సంపుటి:2 సంచిక:104

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక





### గ్రామాల్లో తాగునీటి నిర్వహణ పంచాయతీలకే

- నీళ్లందని గ్రామాలను గుర్తించేందుకు సర్వే
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.1కోటి స్పెషల్ ఫండ్
- కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3,177 ఆవాసాలకు తారు రోడ్లు
- పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

..మిగతా 2 లో

# బీఆర్ఎస్ చచ్చిపోయింది..

- ఎంపీ ఎన్నికల్లో బీజేపీతోనే పోటీ
- ప్రధాని మోడీ ఇచ్చిన.. ఒక్క హామీ అమలు చేయలే
- 'తెలంగాణ' హక్కులను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోంది
- పునర్విభజన చట్టం గురించి పట్టించుకోవడం లేదు
- ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్
- కేటీఆర్, హరీశ్‌రావుకు కూడా సమయం కేటాయిస్తా
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చచ్చిపోయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పోరు బీజేపీతోనే అని పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్లేనన్నారు. బావ, బామ్మర్దులు ఇటీవల బీజేపీని పల్లెత్తుమాట అనకుండా కాంగ్రెస్‌ను విమర్శించడమే బీఆర్ఎస్, బీజేపీ ఒకటేననడానికి నిదర్శనమని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలపై మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ మీటింగ్ తర్వాత రేవంత్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల హక్కులను కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "పునర్విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ వంటి ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు. నల్లధనం తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామని చెప్పారు. ఇంత వరకు చిల్లి గవ్వ కూడా వేయలేదు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తామన్నారు. పెట్టుబడి రాక,

..మిగతా 2 లో



## పాకిస్థాన్ మాజీ ప్రధానికి

# పదేళ్ల జైలు శిక్ష

- సైఫర్ కేసులో స్పెషల్ కోర్టు తీర్పు
- ఇదే కేసులో పాక్ విదేశాంగ మంత్రికి కూడా పదేళ్లు
- గతంలో ఈ కేసును కొట్టిపారేసిన ఇమ్రాన్ ఖాన్

**- విశాలభారతి,వెబ్ డెస్క్:**

పాకిస్థాన్ లో మరో 9 రోజుల్లో సాధారణ ఎన్నికలు జరగనుండగా, నేడు అత్యంత ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అధికార రహస్యాల వెల్లడి కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కు ప్రత్యేక న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో మాజీ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషీకి కూడా శిక్ష పడింది. దీనిపై ఇమ్రాన్ ఖాన్ న్యాయవాది నయీం పంజుతా సోషల్ మీడియాలో స్పందించారు. ఈ తీర్పును తాము అంగీకరించబోమని, ఇది అక్రమం అని పేర్కొన్నారు. ప్రభుత్వ రహస్యాలను లీక్ చేశారన్న అభియోగాలపై ఇమ్రాన్ ఖాన్ చాన్నాళ్లుగా విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసు 'సైఫర్ కేసు'గా ప్రసిద్ధికెక్కింది. గతేడాది అమెరికాలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఓ రహస్య కేబుల్ (సైఫర్)ను పాక్ ప్రభుత్వానికి పంపింది. ఈ కేబుల్ ను ఇమ్రాన్ ఖాన్ బహిర్గతం చేశారన్నది సైఫర్ కేసులో ప్రధాన అభియోగం. అధికార రహస్యాల చట్టం కింద ఈ కేసు విచారణ చేపట్టారు. కాగా, ఇమ్రాన్ ఖాన్ ఈ కేసు విచారణను ఓ జోక్ అని గతంలో కొట్టిపారేశారు. ప్రాసిక్యూషన్ బృందం, డిఫెన్స్ బృందం అందరూ ప్రభుత్వానికి చెందినవారే అయినప్పుడు తమకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. లండన్ లోని కొందరు వ్యక్తులు పక్కా ప్రణాళికతో ఈ తంతు నడిపించారని, ఈ కేసులో ఎలాంటి తీర్పు వస్తుందో తనకు ముందే తెలుసని ఇమ్రాన్ ఖాన్ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ వంటిదేనని విమర్శించారు. కాగా, నేడు స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఇమ్రాన్ ఖాన్ న్యాయవాది ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేయనున్నట్టు తెలుస్తోంది.

# ప్రభుత్వానికి బిగ్ షాక్

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి బ్రేక్
- ఎమ్మెల్సీల ఎంపికపై హైకోర్టులో విచారణ
- ఇరువైపుల వాదనలు విన్న కోర్టు
- విచారణ ఫిబ్రవరి 8కి వాయిదా
- తుది తీర్పు వచ్చే వరకు ప్రమాణం చేయొద్దని ఆదేశాలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ విషయంలో మరో మలుపు తిరిగింది. ఈ కోటాలో ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారాన్ని చేయవద్దని హైకోర్టు సూచించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ప్రమాణ స్వీకారం చేయించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఫిబ్రవరి 8వ తేదీ వరకు గవర్నర్ కోటాలో ఎంపికైన కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని తెలిపింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమరుల్లా ఖాన్లను తమిళిసై సౌందర రాజన్ నియమించారు. వీరిద్దరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్కు సిఫారసు చేసింది. దీనికి గవర్నర్ ఆమోదం తెలిపారు. శనివారం నోటిఫికేషన్ కూడా వచ్చింది. 2023 జులై 31న దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా సిఫారసు చేస్తూ గత ప్రభుత్వం గవర్నర్కు సిఫారసు చేసింది. అయితే 2023 సెప్టెంబర్ 25న ఈ ఇద్దరి పేర్లను ఆమె తిరస్కరించారు. నిబంధనల మేరకు వీరిద్దరి పేర్లను ఆమోదించలేమని గవర్నర్ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.

గవర్నర్ నిర్ణయాన్ని శ్రవణ్, సత్యనారాయణలు సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణలో ఉండగానే కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్‌ను, మీర్ అమీరుల్లాఖాన్‌ను ఎంపిక చేసింది. ఈ ప్రతిపాదనలను గవర్నర్ ఆమోదించారు.





ఇప్పుడు హైకోర్టును శ్రవణ్, సత్యనారాయణలు కోరినట్లుగా తమ కేసు తేలేవరకు కొత్తగా నియామితులైన కోదండరామ్, అమీరుల్లాఖాన్‌ల నియామకాలపై స్టే

..మిగతా 2 లో



# రేవంత్ సర్కార్ ఊగిసలాడుతోంది

- మహేందర్‌రెడ్డి టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎలా అయ్యారు?
- బీహార్ బ్యాచ్ పై చర్యలంటివి.. ఏమైంది?
- బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక నాణానికి బొమ్మబొరుసు లాంటివని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. రెండు పార్టీల మధ్య సంబంధం లేకపోతే గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డవారిపై రేవంత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 2014 నుంచి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వరకు భూములపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని బీజేపీ నేత, మాజీ

..మిగతా 2 లో

# అక్రమార్జన కేసులో..
# ఏసీబీ కస్టడీకి శివబాలకృష్ణ

- నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యదర్శి, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రణాళిక విభాగం అధికారి శివబాలకృష్ణను ఏసీబీ కోర్టు 8 రోజుల కస్టడీకి ఇచ్చింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన ఆయన్ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. ప్రస్తుతం అతడు చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల మణికొండ పుప్పాలగూడ సెక్రటేరియట్‌కాలనీ ఆదిత్య పోర్ట్‌వ్యూ విల్లాతోపాటు, ఆయన సన్నిహితులు, బంధువులకు సంబంధించిన మొత్తం 16 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో రూ.8.26కోట్లు నగదు దొరికింది. మొత్తం స్థిరాస్తుల మార్కెట్ విలువ సుమారు రూ.వంద కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అడ్డదారిలో సంపాదించిన సొమ్ముతో శివబాలకృష్ణ ఎక్కువగా భూములు కొన్నట్లు ఏసీబీ గుర్తించింది. దాదాపు వందెకరాలు ఉండొచ్చని.. అవన్నీ హైదరాబాద్ శివార్లతోపాటు కొడకండ్ల, కల్వకుర్తి, యాదాద్రి, జనగామల్లో గుర్తించినట్లు తెలుస్తోంది. పలు కంపెనీల్లోనూ పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. హెచ్‌ఎండీఏలో డైరెక్టర్‌గా ఉన్నప్పుడే కాకుండా రెరా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరమూ స్థిరాస్తి సంస్థలకు లబ్ధి చేకూర్చడం ద్వారా లెక్కకు మిక్కిలి సంపాదించినట్లు ఏసీబీ అనుమానిస్తోంది.



# వంట అయినంక
# గరిటె తిప్పినట్లుంది

- కాంగ్రెస్ సర్కారుపై హరీశ్‌రావు విమర్శలు
- ఉద్యోగ భర్తీ ప్రక్రియ పూర్తిపై అసహనం
- ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని హామీ
- దృష్టి మరల్చేందుకు స్టాఫ్ నర్సుల నియామక పత్రాల హడావుడి
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

..మిగతా 2 లో



# నేడు ముగియనున్న
# సర్పంచ్‌ల పదవీకాలం!

- గ్రామాల్లో రేపటి నుంచి అధికారుల పాలన
- కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్..
- అప్పుల కుప్పలుగా మారిన పంచాయతీలు
- తమనే కొనసాగించాలని కోరుతున్న సర్పంచ్‌లు
- ససేమిరా అంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- స్పెషల్‌ఆఫీసర్ల జాబితా సిద్ధం




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

నేటితో రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుంది. ఇక పాలనను అధికారులకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు తమనే పదవిలో కొనసాగించాలంటూ సర్పంచులు కోరుతున్నారు. అయితే పొడిగింపుపై ప్రభుత్వం ససేమిరా అంటోంది. గత ప్రభుత్వం హయంలో సకాలంలో నిధులు రాకపోవడంతో గ్రామపంచాయతీలు అప్పుల కుప్పలాగా మారిపోయాయి. దీంతో పెండింగ్‌లో ఉన్న బిల్లులతో పాటు తమ పదవిని పొడిగించాలని సర్పంచ్‌లు డిమాండ్‌చేస్తున్నారు.

**మరికొద్ది గంటల్లో మాజీ సర్పంచ్‌లు..**

మరికొద్ది గంటలలో సర్పంచులు, మాజీ సర్పంచులుగా మారనున్నారు. ఈ ఐదేండ్లలో సర్పంచులకి సరిగా నిధులు రాకున్నా ప్రభుత్వం మాత్రం హడావిడి చేసింది. దీంతో చాల మంది సర్పంచులు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేశారు. ముఖ్యంగా

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
2
బుధవారం,
31.01. 2024
హైదరాబాద్

# నేడు ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం!

మొదటిపేజీ తరువాయి

కొత్త గ్రామ పంచాయతీల నిర్మాణం, శ్మశాన వాటిక, ప్రకృతి వనంలాంటి కార్యక్రమాలని టార్గెట్ పెట్టింది గత ప్రభుత్వం. చాలా మంది సర్పంచులు స్వయంగా ఈ పనులను చేశారు. కానీ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీకి చెందిన సర్పంచులే ఆందోళనకి దిగారు. కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఆస్తులు అమ్మి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు కుడా ఉన్నారు. దీనికి తోడు రెండేండ్లు కరోనా కారణంగా శానిటేషన్ ఇతర పరిశుభ్రత కోసం గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ నిధులు కూడా సరిగా మంజూరు కాలేదు. దీంతో సర్పంచులే ఏదోవిధంగా నిధులని సమకూర్చుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సర్పంచ్‌ల సమస్యలపై కేటీఆర్ నిలదీశారు. అయితే కేటీఆర్‌కి కౌంటర్‌గా కాంగ్రెస్‌తో పాటు, బీజేపీ కుడా స్పందించింది. గత ప్రభుత్వం హయాంలో చేసిన తప్పుల కారణంగానే గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడాయని ఆరోపించింది. ఈ 15 రోజులు అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచుల సమస్యలపైనే వాదనలు వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి ఒకటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదించినది. పార్టీలకతీతంగా సర్పంచ్‌లు మాత్రం తమపదవీ కాలాన్ని పొడిగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసిన తరువాతనే స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగించాలని కోరుతున్నారు.

**స్పెషల్‌ఆఫీసర్ల జాబితా సిద్ధం**

పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి కలెక్టర్లు జాబితా సిద్ధం చేశారు. ఈ మేరకు జాబితాలను కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్రంలో మొత్తం 12,777 గ్రామ పంచాయతీలున్నందున వీటికి అవసరమైన మేరకు నియామకాలు జరగాలన్న ప్రభుత్వ సూచన మేరకు నిర్ణీత నమూనాలో కలెక్టర్లు జాబితాలను రూపొందించారు. ప్రతి అధికారి హోదా, ఏ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఉంటారు. సెల్‌ఫోన్ నెంబర్, వారు నిర్వహించే శాఖ సమాచారాన్ని క్రోడీకరించారు. 12 వేల మందికిపైగా అధికారులు, సిబ్బంది అవసరం ఉన్నందున ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్న వారిని వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్లు సమాచారం ఇచ్చారు.

**వీరే ప్రత్యేకాధికారులు**

తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ రాజ్ సహాయ ఇంజినీర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ (మిషన్ భగీరథ) సహాయ ఇంజినీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవాసంస్థ (ఐసీడీఎస్) సూపర్‌వైజర్లు, మండల విద్యాధికారులు, వ్యవసాయాధికారులు, పశువైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, ఉద్యాన అధికారులు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు, స్కూలు అసిస్టెంట్లను పంచాయతీల్లో నియమించనున్నారు.

# రేవంత్ సర్కార్ ఊగిసలాడుతోంది

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే రఘునందర్ రావు సవాల్ విసిరారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సరైన నిర్ణయాలు తీసుకోలేక ఊగిసలాడుతోందన్నారు. ఆట మొదలైందని మంత్రులు లీక్‌లు ఇస్తున్నారు తప్పితే, తప్పుడు పనులు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య సంబంధం లేకపోతే గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన బ్యూరో క్రాట్స్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

'మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ సతీమణి పేరు మీద 25 ఎకరాల భూమి రిజిస్టర్ అయ్యింది. ధరణి పేరుతో సోమేశ్ కుమార్ 25 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఎందుకు కేసు నమోదు చేయడం లేదు. హెటిరో సంస్థకు ఇచ్చిన భూమి అక్రమమని తెలుసుకున్నప్పుడు, ఎందుకు కేసులు పెట్టి చర్యలు తీసుకోవడం లేదు. డీజీపీ మహేందర్ రెడ్డి అంతు చూస్తానని రేవంత్ రెడ్డి పదే పదే చెప్పారు. ఇప్పుడు మహేందర్ రెడ్డి టీఎస్పీఎస్సీ చైర్మన్ అయ్యారు.' అని రఘునందన్ రావు అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని బీహార్ బ్యాచ్ దోచుకుపోతుందని రేవంత్ రెడ్డి ఆరోపించారని, మరి ఆయన సీఎం అయ్యాక బీహార్, ఆంధ్ర బ్యాచ్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. "కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని కేటీఆర్ ప్రచారం చేస్తున్నారు. అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్‌కు మతి భ్రమించింది. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఎక్కడా పని చేయలేదు కేటీఆర్. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో చెప్పు కేటీఆర్. ఎందుకు వేయొద్దో మేం చెబుతాం. ఎమ్మెల్యేలను గోడ దూకి పారిపోకుండా కాపాడుకునే ప్రయత్నం చేసుకో కేటీఆర్ రఘునందన్‌రావు హెచ్చరించారు.

**అన్ని వర్గాల గొంతుకను వినిపిస్తా**

శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మకు రాజ్యసభ సీటు ఇచ్చినట్లు బావా బామ్మర్దులు సామాజిక మాధ్యామాల్లో తప్పుడు ప్రచారం చేశారని రఘునందన్ రావు మండిపడ్డారు. గన్‌పార్క్ వద్ద ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. శంకరమ్మకు రాజ్యసభ సీటు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. సిరిసిల్లాను ఖాళీ చేపిస్తామని, కేటీఆర్‌ను రాజకీయ రాజీనామా చేపిస్తామని తెలిపారు. ఉప ఎన్నికల్లో శంకరగిరి మాన్యాలు పట్టిస్తామని చెప్పారు.

# వంట అయినంక గరిటె తిప్పినట్లుంది

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనతే..**

తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు.

**ఉద్యోగ నోటిఫికేషన్లు ఏమయ్యాయి?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది 2లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూప్1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్2, జూన్ 1న గ్రూప్3,4 నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

**నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు..**

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డుని అభినందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్‌రావు అన్నారు. స్టాఫ్ నర్స్‌ని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నర్సు పోస్టుల పేరును మా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

# బీఆర్ఎస్ చచ్చిపోయింది..




మొదటిపేజీ తరువాయి

గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో పండిన వరిని కూడా కొనలేని స్థితిలో కేంద్రం ఉంది. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి వందలాది మంది రైతులు చనిపోయినా మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చడంపైనే దృష్టి సారించింది. దేశంలో ఉండే ప్రతి పేదవాడికి 2022లోపు పక్కా ఇల్లు కట్టిస్తామని గత ఎన్నికల్లో మోదీ హామీ ఇచ్చారు. కానీ, ఆయన ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. రాష్ట్రంలో కేసీఆర్ మాదిరిగానే కేంద్రంలో మోదీ భారీగా అప్పులు చేశారు. విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని మోదీ ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు.

ఎమ్మెల్యేలు ఎవరు అడిగినా అపాయింట్‌మెంట్ ఇస్తా పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక, కార్యాచరణపై చర్చించింది. ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్న సీఎం.. ప్రజల్లోకి వెళ్లేందుకు ఫిబ్రవరి రెండో తేదీ నుంచి సభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. అభ్యర్థుల ఎంపిక పూర్తిగా హైకమాండ్‌చూసుకుంటుందని, ఇప్పటికే రాష్ట్రానికి పరిశీలకులను నియమించిందన్నారు. అభ్యర్థులను నిర్ణయించే సర్వ అధికారాలను హైకమాండ్‌కు అప్పగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయనున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, మార్చి 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. "ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఎమ్మెల్యేలు ఎవరు అడిగినా అపాయింట్‌మెంట్ ఇస్తాం. కేటీఆర్, హరీశ్‌రావుకు కూడా సమయం కేటాయిస్తాం. ఎన్నికల హామీలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయి. ఇరిగేషన్ శాఖపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వైట్ పేపర్‌రిలీజ్‌చేస్తాం. ఆ శాఖపై విజిలెన్స్ విచారణ మొదలైంది" అని సీఎం వివరించారు.

'మోదీని మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలవాల్సిందే. కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే విభజన హామీలు పరిష్కారం అవుతాయి. పదేండ్లలో విభజన హామీలను కేసీఆర్ అడగలేదు. మోదీ నెరవేర్చలేదు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం. భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీపై కేటీఆర్ విమర్శలు చేయడం సరికాదు. రాజకీయ కుట్రతోనే ఎమ్మెల్సీగా కోదండరాం ప్రమాణ స్వీకారం వాయిదా వేశారు. కోదండరాంను ఎమ్మెల్సీ కాకుండా అడ్డుకునేందుకే కోర్టులో కేసులు వేశారు. కేసీఆర్‌కు కోదండరాం గొప్పతనం తెలియదు. సోనియా గాంధీ తెలంగాణ నుంచి పోటీచేయాలని తీర్మానం చేసి పంపాం. సోనియాగాంధీ ఏకగ్రీవ ఎన్నికకు అందరూ సహకరిస్తామని ఆశిస్తున్నాం. బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలకు కేటాయింపులు ఉంటాయి'. అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# గ్రామాల్లో తాగునీటి నిర్వహణ పంచాయతీలకే

- నీళ్లందని గ్రామాలను గుర్తించేందుకు సర్వే
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.1కోటి స్పెషల్ ఫండ్
- కృష్ణా గోదావరితో పాటు కొత్త ప్రాజెక్టుల వినియోగం
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3,177 ఆవాసాలకు తారు రోడ్లు
- పంచాయతీరాజ్ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



విశాల భారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వడం కాకుండా, కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. మంగళవారం సెక్రెటేరియట్‌లో సీఎం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగాలపై రివ్యూ నిర్వహించారు.

గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు.వందకు వంద శాతం తెలంగాణలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్లు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని ముఖ్యమంత్రి అన్నారు. దీంతో కేంద్రం నుంచి తెచ్చుకునేందుకు వీలున్న జల జీవన్ మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అలర్ట్ చేశారు.

సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుండడంతో అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజనీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజ నిర్ధారణ బృందం చేసినట్లుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవెలప్మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, హాబిటేషన్లకు రోడ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 422 గ్రామ పంచాయతీలు, 3,177 ఆవాసాలకు ఇప్పటికీ రోడ్డు కనెక్టివిటీ లేదని అధికారులు సీఎం నివేదించారు. వీటన్నింటికీ తారు రోడ్లు వేయాలని సీఎం ఆదేశించారు. సీఎంతో పాటు ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి ఒళ్లు దగ్గరపెట్టుకుని ప్రవర్తించాలి

- కోమటిరెడ్డి చర్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిది
- ఇప్పటి వరకు ఏ మంత్రి ఇలా చేయలేదు
- ఎంపీ లింగయ్య యాదవ్



విశాలభారతి,హైదరాబాద్:

ప్రభుత్వ కార్యక్రమంలో వీధి రౌడీగా ప్రవర్తించిన మంత్రి కోమటిరెడ్డి కోమటిరెడ్డి చర్య ప్రజస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని, ఇలాంటి దుర్మార్గపు చర్య ఇప్పటి వరకు ఏ మంత్రి చేయలేదని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ఫైర్ అయ్యారు. యాదాద్రి భువనగిరి జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి దాడిపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీల అమలును ప్రశ్నించినందుకే దాడి చేశారని ఆరోపించారు. మంత్రి అనే సోయిలేకుండా నిందించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రోటోకాల్ వ్యక్తి పై పోలీసులను అడ్డం పెట్టుకుని అరాచకం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులతో ఏకమై గుండాయిజం చేస్తారా? అని ప్రశ్నించారు. ఎప్పుడు ఏం మాట్లాడతాడో తెలియకుండా కోమటిరెడ్డి ప్రవర్తిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ఆటవిక పాలనతో ప్రజల ఆగ్రహానికి గురవుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని గుర్తు చేశారు. ఒళ్లు దగ్గరపెట్టుకుని ప్రవర్తించాలని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి పరాభవం తప్పదన్నారు. అహంకారంతో వ్యవహరించడం కోమటిరెడ్డి మానుకోవాలని, మా నాయకులను అవమానిస్తే ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు.

# షర్మిలకు ప్రాణహాని

- సంచలన వ్యాఖ్యలు చేసిన అయన్న పాత్రుడు
- సీఎం జగన్ చెల్లిని కూడ వదలదు
- ఆస్తి విషయంలో జగన్ తో షర్మిలకు వివాదం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీపీసీసీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచీ వైఎస్ షర్మిళ ఏపీలో అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక హోదా పేరు చెప్పి కేంద్రంలోని బీజేపీని, రాష్ట్రంలోని వైసీపీని ఆమె తీవ్రస్థాయిలో దుయ్యబడుతున్నారు. ఈ నేపథ్యంలో రివర్స్ లో షర్మిళపై ఫైరవుతున్న వైసీపీ నేతలు ఆమె చంద్రబాబు వదిలిన బాణంగా వర్ణిస్తున్నారు. సోనియా గాంధీ దత్తపుత్రురాలిగా అభివర్ణిస్తున్నారు. ఈ సమయంలో ఆమెకు ప్రాణహాని ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు అయ్యన్న పాత్రుడు. ఇందులో భాగంగా.. బాబయ్ ని చప్పినవారికి చెల్లిని చంపడం ఒక లెక్క కాదంటూ మాట్లాడారు. ఈ నేపథ్యంలో. ఆమెను రక్షించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో"జగన్ కు తల్లి, చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు.. నేనొక లెక్కా.? షర్మిలను అంతమొందించినా ఆశ్చర్య పడక్కర్లేదు.. అందువల్లే ఆమెకు భద్రత పెంచాలి. రాజశేఖర్ రెడ్డి ఆస్తిలో షర్మిల వాటా అది జగన్ ఇవ్వడం లేదు. నాకూ ప్రాణహాని ఉంది.. గన్ మెన్ ను ఇస్తానని ఎస్పీ అంటే నేనే వద్దనేశా.. ఎక్కడ ఉన్నానో గన్ మెన్ లే సమాచారం ఇస్తారని.. అంటూ అయ్యన్నపాత్రుడు ఆరోపించారు.

# ప్రభుత్వానికి బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

విధించాలని అభ్యర్థించింది. ఈ మేరకు ఇరువురి ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రమాణ స్వీకారం చేయవద్దని ఆదేశించింది.

ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ఉత్తర్వులు విడుదలవడంతో సోమవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు శాసనమండలి కార్యాలయానికి ఇద్దరు నాయకులు వెళ్లారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ అందుబాటులో లేనందున వారు వెనుదిరిగారు. ఈ నెల 30 తేదీ ఉదయాన్ని ప్రమాణం చేసేందుకు వీలు కల్పించాలని మండలి కార్యదర్శికి లిఖిత పూర్వకంగా రాశామని కోదండరాం తెలిపారు. అనంతరం గుత్తా సుఖేందర్ ఆరోగ్యం బాగోలేక ఈ నెల 25 నుంచి అందుబాటులో లేనని తెలిపారు. ఈ నెల 31వ తేదీన కొత్తగా ఎంపికైన నలుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పెట్టుకుంటామని సుఖేందర్ పేర్కొన్నారు. ఈ లోపే హైకోర్టులో విచారణ జరిగి ప్రమాణస్వీకారాన్ని 14 రోజులు నిలిపేవేయడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది.




# గాంధీజీ చూపిన బాటలో నడవాలి

**టీఎన్జీవో హైదరాబాద్ ప్రెసిడెంట్ ముజీబ్**

విశాల భారతి, స్టేట్ బ్యూరో:

మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ఆధ్వర్యంలో గృహకల్ప కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్‌కేఆర్ రాజ్‌కుమార్, ట్రెజరర్‌బాలరాజ్, మెంబర్లు ఖాలీద్ అహ్మద్, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్ ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, యూనిట్ అధ్యక్షుడు, కార్యదర్శుల సమక్షంలో గాంధీజీ ఫొటోకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముజీబ్‌మాట్లాడుతూ.. దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. జాతిపిత చూపిన అహింసామార్గంలో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు.



మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, బాపూఘాట్ లో నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు. విశాల భారతి, స్టేట్‌బ్యూరో



సీఎం రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. క్రిష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్‌గుజ్జ కృష్ణ, తదితరులు . – విశాల భారతి, స్టేట్‌బ్యూరో

# ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన పాలకులు

- కుక్కల నియంత్రణ పేరుతో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా
- ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏమైనాటు
- కుక్కలను నియంత్రించే ప్రక్రియ వేగవంతం చేయాలి
- పిర్జాదిగూడ పాలనపై తుంగతుర్తి రవి ఫైర్




**మేడిపల్లి :విశాల భారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లోని గణేష్ నగర్ కాలనీలో నివాసముండే పవన్ తేజ అనే ఆరేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన బాలుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసి తమ పదవులు కాపాడుకోవడమే సరిపోతుందని లక్షలాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏమైనట్టు? ప్రతి డివిజన్లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్,వ్యాక్సినేషన్ ప్రక్రియ ఏమైంది? అని ఫిర్జాదిగూడ ప్రజలు నేడు ప్రశ్నిస్తున్నారని ప్రజలకు జవాబుదారితనంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు నేడు పదవుల కోసం పైరవీలు విహారయాత్రలు చేస్తూ కాలం గడపడం సిగ్గుచేటని,వీధి కుక్కల బెడద పై గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు పాలకుల దృష్టికి,కమిషనర్ దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన ఫలితం మాత్రం శూన్యం.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కూడా పాలకులు పట్టించుకోలేదని కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. లక్షలాది రూపాయలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన పాలకులు దానిని సక్రమంగా నిర్వహించడం లేదని,ఈ సంఘటన అందుకు నిదర్శనం అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా నేడు పీర్జాదిగూడ పరిస్థితి ఉందని ఇకనైనా పాలకులు, అధికారులు కళ్ళు తెరిచి ప్రజా సమస్యల నివారణ కృషి చేయాలని, యుద్ధ ప్రాతిపదికన వీధి కుక్కలను నియంత్రించే ప్రక్రియ వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని తుంగతుర్తి రవి అన్నారు.



## భూ నిర్వాసితులకి న్యాయం చేస్తాం: ఆర్డీవో

**చిట్యాల,విశాలభారతి:** ఉదయ సముద్రం భూనిర్వాసితులకి న్యాయం చేస్తామని ఆర్డీవో ఎన్.రవి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ సంబంధించిన కాలువ ఏరియల్ సర్వే నిర్వహించే సమయంలో గ్రామం లో భూములు కోల్పోతున్న టువంటి వట్టిమర్తి గ్రామ రైతులు అధికారులను అడ్డుకోవడంతో నల్గొండ ఆర్డీవో యన్ రవి గ్రామానికి వచ్చి మాట్లాడుతూ రైతులకి అన్యాయం జరగకుండా చూస్తామని తెలిపారు. కానీ రైతులు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారము మాకు సరిపోదని వాగ్వాదానికి దిగారు. ఆర్డిఓ కల్పించుకొని ప్రభుత్వము ల్యాండ్ యాక్వేషన్ పూర్తికాలేదని ఇప్పటికీ ఎవరి భూభాగం నుంచి వెళ్తుంది అనేది ఫైనల్ కాలేదని భూములు కోల్పోతున్న రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఒకవేళ పోయినా కూడా ప్రభుత్వం నిర్ణయించే దర ప్రకారము అందించి న్యాయం చేస్తామన్నారు. ఆర్డీవో వెంట చిట్యాల ఎమ్మార్వో దశరథ,పలువురు అధికారులు ఉన్నారు.



## గాంధికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్

**ఎల్బీనగర్, విశాలభారతి:** మహత్మ గాంధి 76వ వర్ధంతి సందర్భంగా బి న్ రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్ గౌడ్ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళలు అర్పించారు.ఆమె మాట్లాడుతూ అహింస పరమోదర్భముగ,సత్యాగ్రహము తో భారత రాజ్యాన్ని సాధించారు. అని కొనిమన్నారు. ఈ కార్యక్రములు మాజీ కార్పొరేటర్ తొ పాటు బిఆర్ఎస్ నాయుకులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.




## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి గ్రామంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న జయంతి సందర్భంగా మహాజన ప్రజావాణి వాగ్గేయకారులు ఫౌండర్ సురేష్ ఆధ్వర్యంలో ప్రజా పాటల సభ 30 రోజున నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గద్దర్ కూతురు వెన్నెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొదట గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు మరపురాని గుర్తింపుగా నిలిచి మా తండ్రిగారు పరావధించలేదు ఆయన స్ఫూర్తితో లక్షలమంది గొంతుకలు నేను ఈరోజు వింటున్నాను అని అన్నారు. ఈ యొక్క అభిమానాన్ని నేను జీవితాంతం మరవరాని గుర్తింపుగా గుర్తించుకుంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు పాశం యాదగిరి, చుక్క రామ్ నర్సయ్య, సోమజు యాదగిరి, ఏపూరి యాకన్న, మరియు గద్దర్ అభిమానులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ చిత్రపటానికి నివాళులు

**కాప్రా,విశాలభారతి:** కాప్రా వార్డు కార్యలయం లో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భముగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసీ ఘాన నివాళి అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్యే మాట్లడుతూ జాతిపిత మహాత్మా గాంధీ, అహింసా, సత్యాగ్రహలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు,సర్వజన హితం నా మతం అంటరానితనాన్ని అంత కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం జాతిపిత మహాత్మా గాంధీ మాటలివి.నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు. అదే మార్గంలో భారతావనికిస్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు శిరీష సోమశేకర్ రెడ్డి , దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్ కొత్త రామారావు, దన్ పాల్ రెడ్డి,పావనీ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్స్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .



## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**అడ్డుకున్న కనుకుల పద్మా రెడ్డి**

కంటోన్మెంట్, విశాలభారతి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు బంగ్లా నెంబర్ 219 లో అక్రమంగా నిర్మించిన షెడ్లను కూల్చి వేస్తున్న సందర్భంలో కేజేఆర్ తనయుడు పద్మా రెడ్డి కంటోన్మెంట్ సిబ్బంది, అధికారులు, జెసిపి డ్రైవర్ల పై దురుసుగా ప్రవర్తించిన తీరు అందర్నీ విస్మయం కలిగించింది. అధికారులు తమ పని తాము చేసుకుపోతుంటే పదే పదే అడ్డుపడుతూ కూల్చివేతలు అడ్డుకున్నారు. దీనితో పోలీస్ లు రంగప్రవేశం చేసి ఘర్షణ కు పులిస్టాప్ పెట్టారు.




## వార్తాపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:** పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని మాజీమంత్రి,పీసీసీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాల భారతి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. విశాల భారతి పత్రిక గడిచిన అతికొద్ది సమయంలోనే ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమన్నారు. విశాలభారతి పత్రిక నికార్సైన వార్తలు రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. ప్రసుతం ప్రజాస్వామ్యం లో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ఉందని తెలిపారు. ఇంకా మంచి వ్యాసాలతో విశాలభారతి పత్రిక మునుముందు ప్రజలను చైతన్య పరిచే వార్తలు ప్రజల ముందుకు తీసుక వచ్చేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, టియూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ మీడియా కౌన్సిల్ సభ్యులు ,వి6 రిపోర్టర్ గుణగంటి సురేష్ గౌడ్, టియూడబ్ల్యూజే ఐజేయూ సూర్యాపేట జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు (హెచ్ ఎంటీవీ) రిపోర్టర్ పులుసు నాగరాజు గౌడ్ , విశాలభారతి పత్రిక స్థాపర్, టియూడబ్ల్యూజే ఐజేయూ సూర్యాపేట జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి గుడిపూడి రామకృష్ణ, 4 సైట్ న్యూస్ ఉమ్మడి జిల్లా రిపోర్టర్ షేక్ రషీద్, తెలుగు ప్రభ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, టియూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటి సభ్యులు ఎరుకల సైదులు గౌడ్, పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తాం

**జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్**

**సికింద్రాబాద్, విశాల భారతి:** ఏప్రిల్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 17 పార్లమెంట్ స్థానాలకు దళిత క్రైస్తవ దండోరా అభ్యర్థులు పోటీచేస్తారని జాతీయ కన్వీనర్ ప్రొ. గాలి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం తార్నాక లోని తన కార్యాలంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ గా మామిడి శామ్యూల్ కు నియామక పత్రము అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. త్వరలోనే దక్షిణ జనతా పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు అయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బోయిపల్లి నర్సింహాలు జనరల్ సెక్రటరీ ఎస్ బాలరాజు మేఫ్ జాతీయ నాయకులు ఇనుముల వెంకటస్వామి పాల్గొన్నారు.



## సమస్యలు వివరించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**నాచారం,విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్ ,బి ఆర్ టి యు ఆటో యూనియన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కలిసి, పర్యాటక శాఖ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆటో యూనియన్ బి ఆర్ టి యు సమస్యలను వివరించటం జరిగింది. ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని,సంవత్సరానికి రూ.12 వేలు ఆటో డ్రైవర్లకు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రోజుకు వెయ్యి రూపాయాల ఆదాయంపై గండికొట్టిందని ఆటోవాలాలు అన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని,ఆటో యూనియన్ బి ఆర్ టి యు సమస్యలు పరిష్కరించేవిదంగా చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో మల్లాపుర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభు దాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బొసాని పవన్ , కాప్రా డివిజన్ ప్రెసెడెంట్ రామాంజనేయులు,పి.రమేష్ ,బాలకృష్ణ ,శ్రీనివాస్ ,యు.రమేష్ ,సాయి కిరణ్ పాల్గోన్నారు.




## ఫిబ్రవరి 1 నుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ

- త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష
- విడివిడిగా టెట్, డీఎస్సీ
- ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు
- పరీక్షల నిర్వహణకే 15 రోజులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలను ఒకేసారి కాకుండా.. విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్ కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత 1015 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తుల స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మొత్తం 6వేల పోస్టులను డీఎస్సీలో భర్తీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం వెనువెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. మొదట టెట్ నిర్వహించి, ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహించనున్నారు. కాగా డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే విషయం తెలిసిందే. ఈసారి టెట్ , డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు పేపర్ 1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్ 2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీడియట్ లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్నవారు మాత్రమే టెట్ రాసేందుకు అర్హులు. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో 40 శాతం అర్హత మార్కులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని ఈ ఒక్కసారి మాత్రమే అనుమతిస్తామని, తదుపరి జరిగే డీఎస్సీ పరీక్షలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది.

## వంద ఏళ్ల ఓయూకు వెయ్యికోట్లు కేటాయించాలి..!!

ఎంతో ఉన్నతమైన, ఉజ్వలమైన చరిత కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయం పదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. స్వరాష్ట్రంలో ఓయూకు పునర్ వైభవం రావాల్సిన ఆవశ్యకత ఉన్నది. 1200మంది అధ్యాపకులు ఉండాల్సిన వర్సిటీలో కేవలం 350 మంది ప్రొఫెసర్లు మాత్రమే ఉండటంతో బోధన రంగం కుంటుపడింది. ఫలితంగా ఎన్నో ఆశలతో గ్రామీణ ప్రాంతం నుంచి వర్సిటీకి వస్తోన్న పేద, మధ్య తరగతి విద్యార్థులు సృజనాత్మక ఆలోచన విధానాన్ని కోల్పోతున్నారు. ఒకప్పుడు పరిశోధన రంగంలో గొప్ప విప్లవాన్ని సృష్టించిన ఓయూ విద్యార్థులు నేడు పరిశోధన విద్యపై పెద్దగా ఆసక్తి చూపించడంలేదు. ఇది ఈకాలపు తెలంగాణ ఉన్నత విద్యా రంగంలో చోటు చేసుకున్న పెద్ద విషాదం. ఇది విద్యా రంగానికే కాదు.. తెలంగాణ సమాజానికి కూడా ఏమాత్రం మంచిది కాదు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఉస్మానియాను ఉద్ధరించాలనే ప్రగతిశీల ఆలోచన చేయలేదు . ఉద్యమానికి వర్సిటీలు సైరన్ ఊదినప్పుడు..తెలంగాణ విశ్వ విద్యాలయాలను ప్రపంచ శ్రేణి వర్సిటీలతో పోటీ పడేలా చేస్తామని ప్రగల్భాలు పలికారు కేసీఆర్. కానీ, గత పదేళ్ళలో రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నది కళ్ళముందు కనబడుతున్న వాస్తవం. మౌళిక సదుపాయాల కోసం ఓయూ, కేయూతోపాటు తెలంగాణలోని వర్సిటీ విద్యార్థులు రోడ్డెక్కినప్పుడు కనీసం ఓ బాధ్యతగా రివ్యూ చేసిన దాఖలాలు కూడా లేవు. ఎప్పుడో నిర్మాణమైన వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకొని పెచ్చులూడిపోతున్నాయి. వానాకాలం వస్తే చినుకుల సవ్వడి వింటూ జాగారం చేయాల్సిన దుస్థితి. నాణ్యమైన ఆహారం కోసం ధర్నాలు చేపట్టాల్సిన దౌర్భాగ్యం, పదేళ్లలో నిత్యకృత్య వార్తలు అయ్యాయి. తెలంగాణ ఉద్యమాన్ని వేలు పట్టుకు నడిపించిన ఓయూకు స్వరాష్ట్రంలో ఇలాంటి అనుభవం ఎదురు అవుతుందని బహుశా ఏ ఒక్కరు ఊహించలేదు.

ఓయూకు నిధులు కేటాయించాలని అన్ని విద్యార్థి సంఘాలు బడ్జెట్ సమావేశాలకు ముందు పాలకులకు వినతిపత్రాలు ఇవ్వడం.. ఆ తర్వాత వాటిని బుట్టదాఖలు చేయడం గత ప్రభుత్వం సంప్రదాయంగా పాటించింది. ఓయూను నమ్మించి మోసగించిన కేసీఆర్ ఓయూ శతాబ్ది ఉత్సవాలకు రావడాన్ని విద్యార్థి లోకం తీవ్రంగా ఆక్షేపించింది. కేసీఆర్ కు చెప్పులు చూపించడంతో ఓయూపై కక్షను మరింత పెంచుకున్నారు కావొచ్చు. అందుకే ఆయన కోశానా సహృద్భావంతో ఓయూకు నిధులు కేటాయించేందుకు అంగీకరించలేదేమో. ఉద్యమ దళపతులమని ప్రచారం చేసుకున్న నేతలు ఎలాగూ ఉస్మానియాకు చేయూతనివ్వలేదు. కనీసం ఈ కొత్త ప్రభుత్వమైనా ఉస్మానియాను చక్కదిద్దే బాధ్యతను భుజానకెత్తుకోవాలి. ఉస్మానియాకు పునర్ వైభవం తీసుకొస్తామని పలు సందర్భాల్లో పీసీసీ చీఫ్ హోదాలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సీఎం కావడంతో ఆయన హయాంలోనైనా ఉస్మానియా ఉద్ధరణకు పునాది పడుతుందని ఓయూ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నది.

ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఉస్మానియా వర్సిటీకి 1000కోట్లు కేటాయించాలి. ఒక్కో వసతి గృహంలో ఒక్కో రూమ్ లో ఐదారుగురు ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి గృహాలను పెంచాలి. అమ్మాయిల వసతి గృహాల వద్ద భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలి. రాష్ట్ర స్థాయిలో పీహెచ్ డీ, పీజీ విద్యార్థులకు ఫెలో షిప్స్ ఇచ్చి ప్రతి విద్యార్థికి ఆర్థిక చేయూతనివ్వాలి. విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగేలా చొరవ చూపాలి. ఓయూకు పునర్ వైభవం కోసం రేవంత్ రెడ్డి చొరవ చూపితే ఉన్నత విద్యా రంగ అభివృద్ధికి స్వరాష్ట్రంలో బీజం వేసిన తొలి ముఖ్యమంత్రి అవుతరు.

ఏడాది లోపు 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని విద్యార్థి, నిరుద్యోగ ఆదరణను చూరగొన్న రేవంత్.. వాళ్ళ ఆశలను సమాధి చేయొద్దు. ఓయూలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వేగంగా భర్తీ చేయాలి. దాని ద్వారా ఉన్నత విద్యారంగం బలోపేతం కావడమే కాదు.. ఉద్యోగాల భర్తీలో సర్కార్ కు చిత్తశుద్ధి ఉందనే సందేశాన్ని ఇచ్చిన వారు కూడా అవుతారు. గత పాలకుడు మాదిరి కాకుండా ఓయూ ఉన్నతికి శ్రీకారం చుట్టడం ద్వారా ఉన్నత విద్యారంగంలో తనదైన మార్క్ రేవంత్ వేస్తారని ఆశిస్తూ..

**ప్రశాంత్ పగిళ్ల, ఓయూ విద్యార్థి, 9581262429**

# కబ్జా కోరల్లో చెరువు



- సుమారు 77 ఎకరాల దాకా కబ్జా తనిఖీల్లో రెవిన్యూ అధికారులు
- రాజకీయ పలుకుబడితో బయటకు రాని నిజాలు
- అధికారులు చర్యలు చేపట్టాలంటున్న రైతులు

**పినపాక, విశాలభారతి :** మండల కేంద్రంలోని పినపాక చెరువు కబ్జా కోరల్లో మునిగి తేలుతుంది. 125 సర్వే నెంబర్ లో గల ఈ చెరువు 127 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 127 ఎకరాల భూమి కబ్జా కాగా ఇంకా 50 ఎకరాలు మిగులు ఉందని రైతు వెల్లడిస్తున్నారు. చెరువు శిఖం కబ్జా కావడంతో రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి కబ్జాదారులపై చర్యలు చేపట్టాలని పలు రైతులు కోరుచున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ పలుకబడితో కొందరు కబ్జాదారులు చెరువు శిఖం భూములను సాగు చేస్తూ, ఆక్రమించి పంటలు వేస్తూ సాగు చేస్తూ ఏకంగా ఆ భూమిని అమ్మకానికి పెట్టిన కొందరు ప్రబుద్ధులు. గోపాలరావు పేట గ్రామానికి చెందిన ఒక రైతు ఆ భూములను అమ్మకానికి పెట్టడంతో జీర్ణించుకోలేని రైతులు సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెవిన్యూ అధికారులు చెరువు శిఖం భూములపై ఆరా తీయగా కబ్జాకు గురైంది నిజమేనని కబ్జాదారులపై చర్యలు చేపట్టి భూములను కాపాడుతామని రైతులకు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు ఫిర్యాదు రాకపోవడంతో అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడలేదని పలువురు రైతులు అంటున్నారు. చెరువు శిఖం భూములను సర్వే చేయించి కబ్జా గురైన భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని రైతులు ముక్తంతో కోరుతున్నారు.



# ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**తుంగతుర్తి, విశాలభారతి:** విద్యార్థి దశ నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సఖి కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సఖి కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ మేరకు . విద్యార్థులకు ఫోకస్కో చట్టం,లింగ వివక్షత ,సమానత్వం , పిల్లల అక్రమ రవాణా పై, అవగాహన కల్పించారు. వివిధ రకాల హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తుండే విధంగా ఉదాహరణతో వివరించారు.



# శాలిగౌరారం మండలాన్ని అభివృద్ధి చేస్తాం

- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే
- హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

**శాలిగౌరారం, విశాలభారతి:** మండలంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మనిమద్దె గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.మనిమద్దె గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. బైరవునిబండ గ్రామంలో ప్రాధమిక ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ, వంటగదిని ప్రారంభించారు.
స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లబ్ది దారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి&షాది ముభారఖ్ చెక్ లను ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారాన్ని ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా అందజేస్తుదన్నారు. ఆకారం గ్రామంలో నూతన హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో శాలిగౌరారం మండల అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి మండల పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి,తహశీల్దార్ పాల్ సింగ్, ఆర్ ఐ నవీన్, ఎంఈఓ నాగయ్య, ఇంఛార్జి ఎంపీడీఓ సుధాకర్, జడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,ఆకారం సర్పంచ్ సమరం రెడ్డి కాంగ్రెస్ నాయకులు గోదల నరేందర్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి,ఇంతియాజ్ ,నోముల జనార్దన్,వేముల గోపినాథ్ ,లోడంగి మహేష్, బెల్లి వీరభద్రం పాల్గొన్నారు.



# విశాల భారతి క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని మాజీమంత్రి,పీసీసీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాల భారతి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. విశాల భారతి పత్రిక గడిచిన అతికొద్ది సమయంలోనే ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమన్నారు. విశాలభారతి పత్రిక నికార్సైన వార్తలు రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. ప్రసుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ఉందని తెలిపారు. ఇంకా మంచి వ్యాసాలతో విశాలభారతి పత్రిక మునుముందు ప్రజలను చైతన్య పరిచే వార్తలు ప్రజల ముందుకు తీసుక వచ్చేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, టియూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ మీడియా కాన్సిల్ సభ్యులు,వి6 రిపోర్టర్ గుణగంటి సురేష్ గౌడ్, టియూడబ్ల్యూజే ఐజేయూ సూర్యాపేట జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు (హెచ్ ఎంటీవీ) రిపోర్టర్ పులుసు నాగరాజు గౌడ్ , విశాలభారతి పత్రిక స్థాపర్, టియూడబ్ల్యూజే ఐజేయూ సూర్యాపేట జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి గుడిపూడి రామకృష్ణ, 4 సైట్ న్యూస్ ఉమ్మడి జిల్లా రిపోర్టర్ షేక్ రషీద్, తెలుగు ప్రభ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, టియూడబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు ఎరుకల సైదులు గౌడ్, పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి



చావా శివరామకృష్ణ

**పాలేరు విశాలభారతి:** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరుడు పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెూమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా జీపీ బిల్డింగ్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని చావా శివరామకృష్ణ తెలిపారు.



# పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట, విశాలభారతి:** పట్టణ కేంద్రలోని మన్నా చర్చ్ నందు సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ నూతన కమిటీనీ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు, బిషప్ దుర్గం ప్రభాకర్, రెవ. యం. హోజర్య, గౌరవ సలహా దారులు రెవ. డా. రెమడాల రూబెన్,రెవ.బొక్క ఏలీయా రాజు ,పాస్టర్ రాజబాబు ఆధ్వర్యంలో రెవ. డా. పి. జాన్ మార్క్ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రెవ. డా. జలగం జేమ్స్, ఉపాధ్యక్షులుగా పాల్వాయి కోర్నెలి, మామిడి క్రిష్టాఫర్ ,ప్రధాన కార్యదర్శి గా బానోత్ సామెల్,సహా కార్యదర్శి గా ఆర్. మోజెస్, మిద్దె నతనియెల్,కోశాధికారిగా శాగా యాకోబు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొజ్జ ప్రశాంత్ కుమార్, కో కన్వీనర్గా సైదా నాయక్ లను ఎన్నుకోవడం జరిగిందని, ఎన్నుకోబడిన నూతన కమిటీ కొరకు ప్రత్యేకంగా ప్రార్థించి అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దాదాపు 100 మంది పాస్టర్స్ పట్టణ మరియు మండలాల వారీగా నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ.డా జలగం జేమ్స్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ సభ్యులందరిని కలుపుకొని సంఘ అభివృద్ధికీ పాటు పడతనని,గతంలో ఆత్మకూర్ (యస్ ) అధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా, గౌరవ సలహాదారులుగా, గౌరవ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రెవ. ఐ. గాబ్రియేల్,పట్టణ ప్రధాన కార్యదర్శి దారావత్ లాకు నాయక్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్ పాల్, పట్టణ కోశాధికారి రెవ.ఆర్. స్పర్జన్ రాజు,పట్టణ కన్వీనర్ వి.పిలిఫ్,పాస్టర్ కుర్ర అపోలో,పెన్ పహాడ్ అధ్యక్షులు జాన్ ప్రకాష్, పాస్టర్ కొండేటి తదితరులు పాల్గొన్నారు.




# గాంధీకి నివాళులు

**మునగాల, విశాలభారతి:** గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో వలసవాదుల చేర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట ఓరవడి నేర్పిన మహనీయుల జాతిపితకు ఇవే మా నివాళులు అని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ పివిడి ప్రసాద్, ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు, కందిబండ మంగేష్, చక్క కిషోర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**హాస్టళ్ళ శుచి, పరిశుభ్రతపై సిబ్బందికి ఒకరోజు శిక్షణ సదస్సు**

సూర్యాపేట, విశాలభారతి: సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా హాస్టల్లోని వంట మనిషి తో పాటు సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ మీడియా అధికారి ఎ. అంజయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కె. శంకర్ లు అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, డైరెక్టర్ నరసింహారెడ్డి ల ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ప్రత్యేక వసతి గృహంలో గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల వంట మనుషులకు మంగళవారం ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. హాస్టల్లోని వంట మనుషులు వంట చేయు సమయంలో తీసుకోవాల్సిన సూచనలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే రుచికరమైన వంటలు చేయాలని ప్రతి ఒక్కరు మన ఇంట్లో సొంత పిల్లలను ఎలాగైతే చూసుకుంటామో ఆ విధంగా హాస్టల్ పిల్లలను చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి కె.పార్థసారథి, వసతిగృహ సంక్షేమ అధికారి బి. గిరిధర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఆయా హాస్టళ్లకు చెందిన వంట మనుషులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ మ్యూజియం ఏర్పాటు చేస్తాము

**కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాలుగా చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తెలియజేస్తానని మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గాంధిజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, రామ రాజ్యం సాధన దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి 76 వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు ఆధ్వర్యంలో ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా పనిచేసిన సమయంలో పిఎమ్ రోజ్ గార్ యోజన పథకం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీకి నిధులు అదేవిధంగా పథకాలు రూపొందించి అమలు చేశారని అన్నారు. సూర్యాపేట పట్టణంలోని గాంధి పార్క్ నందు మహాత్మా గాంధీ మ్యూజియం ఏర్పాటు తో పాటు, గాంధి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంజి రోడ్ లోని గాంధి విగ్రహం దెబ్బతిన్నందున నూతన విగ్రహాన్ని గాంధి జయంతి అక్టోబర్ 2 వ తేది లోపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, ఆర్య వైశ్య నాయకులు బండారు రాజా, మీలా వాసుదేవ్, పయిడిమర్రి కేశవులు, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

**మోతె, విశాలభారతి:** అమర జీవి ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు మట్టి పెల్లి సైదులు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో ఎడమ చంద్రారెడ్డి 34 వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి దండ వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతే మండలంలో సిపిఎం పార్టీ బలోపేతం కోసం ఎడమ చంద్రారెడ్డిచేసిన కృషి మరవలేనిది అన్నారు. మోతే మండల వ్యాప్తంగాఅనేక గ్రామాలలో భూపోరాటాలు, రైతాంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించాడని గుర్తు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసంపోరాడుతున్న ఎడమ చంద్రారెడ్డిని కసాయి కాంగ్రెస్ గుండాలుహత్య చేసి చంపారని అన్నారు. ఆయన జీవితాన్నిఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. అమరవీరుల స్ఫూర్తి తో మోతే మండల సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, జిల్లపల్లి నాగయ్య, సోమ గాని మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, మహిళా సంఘం నాయకురాలుఎడమ పద్మ,అండెం వెంకటమ్మ నాయకులు గురజాల నాగయ్య, తురక నాగమ్మ, దోసపాటి సైదులు, లచ్చుమల్ల సత్యం, గురజాల వసంత, దోసపాటి గణేష్, గురజాల జానమ్మ దోసపాటి పాపమ్మ,దోసపాటి వెంకన్న, బోల్లెదు శంకర్ దోసపాటి చిన్న శీను పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతోనే అభివృద్ధి

**- సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి**

**గరిడేపల్లి, విశాలభారతి:** కల్మలచెరువు గ్రామ పరిధిలోని గంగ నగర్ లో ఈరోజు సిసి రోడ్లకు శంకుస్థాపన గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి చేశారు. తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోనే నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నట్టే విజయ్,మాజీ జడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్,వార్డ్ నెంబర్లు ప్రేమ్, నాగేష్,బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల సత్యనారాయణ రెడ్డి, అదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక తోడ్పాటు అందించడమే క్రీబ్ కో సంస్థ లక్ష్యం

**మార్కెటింగ్ మేనేజర్ ఎం మునిరెడ్డి**

**నడిగూడెం విశాలభారతి:** క్రీబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో పేదలను ఆదుకునేందుకు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ మార్కెటింగ్ మేనేజర్ ఎం ముని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బృందావనపురం గ్రామంలో నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ పుట్టా రమేష్ అధ్యక్షతన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేదలైన కాసాని లింగమ్మ,కామల్ల ధనమ్మ ఖమ్మంపాటి మౌనిక లకు కుట్టు మిషన్లు అందజేశారు. శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామానికి చెత్తకుండీలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ అన్నమయ్య, ఎంపీటీసీ గోలి సునీతా వెంకటరేశ్వర్లు క్రీబ్ కో ఫీల్డ్ ఆఫీసర్ పి నవీన్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసులులో వేగం పెంచాలి

- గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలి
- అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలి
- అదనపు కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో ఇంటి పన్ను వసూలు నిర్దేశించిన సమయం నాటికి నూరు శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచుల పదవీ కాలం త్వరలో ముగియనున్నందున పారదర్శకంగా అన్ని జి.పి.లకు ప్రత్యేక అధికారుల నియామకం త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడ కూడా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించవద్దని పేర్కొన్నారు. జి.పి లలో పన్ను వసూలు నిర్దేశించిన సమయానికి నూరు శాతం వసూలు అయ్యేలా చూడాలని, ఇప్పటివరకు 56 శాతం పన్ను వసూలు చేయడం జరిగిందని అలాగే ఎం.పి.ఓ లు పన్ను వసూలు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీల నుండి కూడా పన్ను వసూలు చేపట్టాలని సూచించారు. జి.పి.లలో అత్యవసరమున్న జి.పి. భవనాలు, కాంపౌండ్ వాల్స్, పాఠశాలలో అదనపు గదులు నిర్మాణం అలాగే మరమ్మత్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదిశగా ప్రతిపాదనలు ఉండాలని సూచించారు. జి.పి.లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ఈ గ్రామ్ స్వరాజు పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. 197 జి.పి. లలో ఎఫ్.టి.ఓ ల మేరకు చేపట్టిన మరుగుదొడ్ల లకు నిబంధనల మేరకు చెల్లింపులు చేపట్టాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా ఇంటి పన్ను వసూలు, ప్రత్యేక అధికారుల నియామకం, ఈ జి ఎస్ పనుల పై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో సి.ఈ.ఓ సురేష్ కుమార్, డిఆర్డీఓ కిరణ్ కుమార్, డి.పి.ఓ యాదయ్య, ఎంపీడీఓ లు, ఎం.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా చింత సృజన్ కుమార్ నియామకం



**దేవరుప్పుల, విశాలభారతి:** నెహ్రూ యువ కేంద్రం (ఎన్ వై కే ఎస్) అడ్వైజర్ కమిటీ మెంబర్ గా బీజేపీ జనగామ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్ ని కేంద్ర ప్రభుత్వ యూత్ & స్పోర్ట్స్ మంత్రి వర్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్ నియమించారు. ఈ సందర్భంగా నియామకానికి సహకరించిన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డికి,సహకరించిన పెద్దలందరికీ సృజన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా తలారి గణేష్



**రామన్నపేట, విశాలభారతి:** తెలంగాణ సామాజిక రచయితల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ గా యువ జర్నలిస్ట్, రచయిత తలారి గణేష్ ను నియామకం చేసినట్లు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి తెలిపారు. పత్రికా రంగంలో రాణిస్తూ వివిధ పత్రికలకు సంచలనాలకు మారుపేరైన శీర్షికలు, వ్యాసాలు రాస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగొంటున్న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గణేష్ యొక్క ప్రతిభ, సామాజిక స్పృహను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లాకు కన్వీనర్ గా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి వెల్లడించారు. సమాజానికి దిక్సూచి రచయితలేనని, సామాజిక అంశాలపై రచయితలు దృష్టి పెట్టి సంచలనాత్మక అంశాలను రాసి పాటకుల హృదయాలను దోచుకోవాలని పేర్కొన్నారు. తనను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు సతీష్ రెడ్డికి గణేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అదిలాబాద్ ఎంపీ రేసులో డాక్టర్ రాహుల్

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా
- వైద్య వృత్తిలో కొనసాగుతూ రాజకీయాల్లోకి



**ఆదిలాబాద్, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా అందరి చూపు పార్లమెంట్ ఎన్నికల పై పడింది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆశావహులు గా మిగిలిపోయిన ప్రధాన పార్టీలోని నేతలంతా పార్లమెంట్ టికెట్ పై పడింది. ఈ తరుణంలో గత 15 యేండ్ల నుండి ప్రజల్లో ఉంటూ వైద్య వృత్తిలో కొనసాగుతూ అన్ని రకాలుగా ప్రజలకు సేవలందిస్తున్న బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం బోందిడి గ్రామానికి చెందిన ఆడే రాహుల్ పేరు బీజేపీ పరిగణలోకి తీసుకుందని విశ్వసనీయ సమాచారం అందింది. బీజేపీ అధిష్టానం ఈ వ్యక్తిని పరిగణలోకి ఎందుకు తీసుకుందని చుసుకున్నట్లైతే గతంలో నెరడిగొండ జెడ్పీటీసీ గా డాక్టర్ రాహుల్ తల్లి ఆడే పంచపులా గతంలో పనిచేసిన రాజకీయ కుటుంబ ప్రస్తావన ఉంది. అదేవిధంగా కుటుంబంలో జిల్లా స్థాయిలో కీలకమైన ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగుతూ సేవలందిస్తున్న ఘనత ఈ కుటుంబానికి ఉంది. ఎస్టి లంబాడ సామాజిక వర్గానికి చెందిన యువకుడిగా సమాజంలో ప్రజలకి అన్నిరకాలుగా గత కొన్ని యేండ్ల నుండి వైద్య వృత్తిలో కొనసాగుతూ, చిన్నప్పటి నుండి శిశు మందిర్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి 20 ఏళ్లుగా ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తిగా సమాజంలో ఆడే రాహుల్ అనే పేరు ప్రజల్లో పాతుకుపోయింది. ఈ తరుణంలో సమాజానికి మరింత సేవలు అందించాలనే ధృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన కలగడంతో అదిలాబాద్ జిల్లా ఎంపీ బరిలో నిలబడి ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నాడు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తి కావడంతో బిజెపి అధిష్టానం ఎంపీ బరిలో ఆడే రాహుల్ పేరు ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో దాదాపు 7 ఏండ్లు బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంఛార్జి గా విధులు నిర్వహించి కోవిడ్ కష్టకాలంలో జూడ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత ఉంది. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర,జిల్లా కీలకమైన నేతల వద్ద ఎంపీ అభ్యర్థిగా ఆడే రాహుల్ పేరు దాదాపు ఖరారు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆర్ఎస్ఎస్ కీలకమైన వ్యక్తి బి ఎల్ సంతోష్ వద్ద ఎంపీ అభ్యర్థి గా డాక్టర్ రాహుల్ పేరు పరిశీలనలో ఉందని చెప్పుకోవచ్చు. యువకుడు రాబోయే తరాలకు మరిన్ని సేవలు అందించాలని ధృఢ సంకల్పంతో ఎంపీ బరిలో నిలిచి ఆదిలాబాద్ జిల్లా రుపు రేఖలు మార్చి మరింత అభివృధి దిశగా అడుగులు వేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాడని ఆదిలాబాద్ జిల్లా వాసులు అభిప్రాయపడుతున్నారు.



## ఘనంగా కళాశాల ఫేర్వెల్ డే

- భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలి
- విద్యార్థులు చెడుకు దూరంగా, మంచికి దగ్గరగా ఉండాలి
- ఫేర్వెల్ డే వేడుకలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాల భారతి :** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని, గమ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చదవాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తాను చదువుకున్న కళాశాలకు గెస్ట్ గా రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు ఒక అంకితభావంతో ఒక ఆశయంతో పట్టుదలతో పనిచేసే ప్రజల మధ్యలోనే ఉంటూ ఈ స్థాయికి వచ్చానని, విద్యార్థిని విద్యార్థులు కూడా ఒక లక్ష్యాన్ని గమ్యాన్ని పెట్టుకొని చదవాలని అన్నారు. విద్యార్థులు చెడుకు దూరంగా, మంచికి దగ్గరగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా విద్యాబుద్ధులు అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని ఆయన అన్నారు. కార్యక్రమానికి మణుగూరు డిఎస్పి రాఘవేందర్ రావు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, మహిళా నాయకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

**దేవరుప్పుల తహసీల్దార్ హుస్సేన్**



దేవరుప్పుల, విశాలభారతి: మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ అన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని..
ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామని. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందని అన్నారు. మండలంలోని 2020 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని.తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు జూనియర్ సహాయకులు అధికారి శ్రీధర్ అందుబాటులో ఉంటారని పూర్తి వివరాలకు 8096920517 గల సెల్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ లు రాజు,ఆంధ్రయ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల, విశాలభారతి:** అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన మన జాతిపిత 'మహాత్మాగాంధీ' 75వ వర్ధంతి నేడు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి పై విమర్శలు చేస్తే సహించం

- తొమ్మిదిన్నర ఏళ్లలో ఏం అభివృద్ధి చేసిండ్రు
- జెన్ కోలో ఉద్యోగాలు అమ్ముకుంది ఎవరో ప్రజలకు తెలుసు



**మిర్యాలగూడ, విశాలభారతి:** ఆర్ అండ్ బీ శాఖ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్థాయికి మించి అర్థరహితమైన విమర్శలు చేస్తే సహించేది లేదని కేవీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు, మిర్యాలగూడ మున్సిపాలిటీ 43వ వార్డు కౌన్సిలర్ ఎం. డి జానిపాష అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.
నాడు ఉమ్మడి ఏపీలో మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తే అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తన తొమ్మిదిన్నర ఏళ్లలో పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అభివృద్ధి చేయకుండా అధికారం కోల్పోయి విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతి అధికారులను పెంచి పోషించి ధరణి పోర్టల్ పేరిట వేలకోట్ల భూ దందా సాగించిన బీఆర్ఎస్ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు ఇటీవల ఏర్పాటైన ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జెన్ కో లో నేరుగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలు తమ తప్పుల పై చర్చ జరగకుండా కోమటిరెడ్డి పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వెంకట కృష్ణ, విష్ణు, నరేష్ తదితరులున్నారు.



## ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తా

- ఎమ్మెల్యే వేముల
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిట్యాల, విశాలభారతి: వట్టిమర్తి గ్రామంలో అసంపూర్తి గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పల్లెప్రకృతి వనం,యాదవ సంఘం భవనం ప్రారంబించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కని నాటి ప్రకృతివణం చాలా బాగుందని
అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందని అన్నారు.గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశానని కానీ వాటిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదని అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ల సహకారంతో నిర్మాణాలను పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.యాదవలకు గొర్రెల యూనిట్లు గత ప్రభుత్వంలో సబ్సిడీ ద్వారా అందజేసేదని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందజేస్తుందని అన్నారు. అలాగే జాతీయ రహదారి నుండి వట్టిమర్తి మీదుగా వనిపాకల వరకు రోడ్డు మార్గాన్ని పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం వనిపాకల గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గ్రామ సర్పంచులు బుర్రి రవీందర్ రెడ్డి, మేడి లింగమ్మ నరసింహ,ఎంపీటీసీ ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,ఉప సర్పంచ్ లు సాగర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బివిహెచ్ పిఎస్ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్యాపేట, విశాలభారతి:** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పట్టణ అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన కుర్రి నాగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పట్టణ,మండల నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల ఆత్మగౌరవం అనేది రాజ్యాధికారంలో భాగస్వామ్యమేనని అన్నారు. అదే లక్ష్యంతో సంఘ సభ్యులంతా తన పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. వాటిని సాధించాలంటే మన సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో కుసుమవారిగూడెం గ్రామానికి చెందిన కుర్రి నాగయ్యని పట్టణ అధ్యక్షులుగా ప్రకటించడంతో పాటు పట్టణ,సూర్యాపేట మండలం కమిటీని ఎన్నుకున్నారు. వారిలో పట్టణ ఉపాధ్యక్షులుగా నాగవెల్లి కరుణాకర్,మండల అధ్యక్షునిగా కోసూరి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి కరుణాకర్ లను నియమిస్తున్నట్లు తెలిపి వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య,ఆత్మకూర్(ఎస్)మండల అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్,కొండ సైదులు,జాటోత్ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలను సస్యశ్యామలం చేస్తా

**ఎమ్మెల్యే వేముల**

**చిట్యాల, విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేస్తానని నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వేంబావి, తాళ్ల వెల్లంల, బోయగుబ్బ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంబావి గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తాళ్ల వెల్లంల గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోయగుబ్బ గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆమ్ లోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని చిట్యాల మండలంలోని ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఉత్తమ మండలం గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతాయని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, సర్పంచ్ లు కంచర్ల సునీత వెంకట్ రెడ్డి,జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎంవిహెచ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీశైలం, అద్దెల లింగారెడ్డి,బట్టు ఐలేష్,ఎద్దుల పూరి కృష్ణ ఏర్పుల పరమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్**

**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచెర్ల విలేజ్ విద్యాజ్యోతి హై స్కూల్ ప్రాంగణంలో చెట్లను నరికి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దండు రమేష్, మాచర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మూర్ రూరల్ సిఐగా శ్రీధర్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** ఆర్మూర్ రూరల్ సీఐగా శ్రీధర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. బాల్కొండ మండల కేంద్రంలోని రూరల్ సిఐ కార్యాలయంలో ఆయన పదవి బాధ్యతలను చేపట్టారు. కామారెడ్డి డి.సి.ఆర్.బి నుండి బదిలీపై ఆర్మూర్ రూరల్ సిఐగా వచ్చారు.

# మండల సర్వసభ్య సమావేశం

**ఘనంగా సర్పంచ్ లకు సన్మానం**



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆర్మూర్ మహేష్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, జడ్పీ కోఆప్షన్ మెంబెర్ మొయిజ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు. గ్రామంలోని సమస్యలను వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి ఆర్మూర్ మహేష్ మాట్లాడుతూ.. సర్పంచ్ లు కరోణ సమయంలో చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రానున్న వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. అలాగే పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని తెలిపారు. ఈ నెలలో సర్పంచ్ ల పదవికాలం ముగియనునడంతో వారిని మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వర్, తహశీల్దార్ వెంకటరమణ, ఎంపిఓ గంగా మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ముస్లిం కమిటీ నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మంగళవారం నందిపేట్ మండల ముస్లిం కమిటీ నాయకులు అంకాపూర్ వెళ్లి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తను అందరివాడని అందరి కోసం పని చేస్తానని కుల మతాలకు అతీతంగా పార్టీ జెండాలకు అతీతంగా అందరికి కలుపుకొని పని చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి నందిపేట్ మండల ముస్లిం కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ జావేద్ (ఖుదాన్పూర్), ఫౌండర్ షేక్ గౌస్, కోశాధికారి మహిమూద్ (తల్వెద), ఈ సి మెంబర్ లు షాదుల్లా అయిలపూర్, డా. గుడుసాబ్ దేవిపట్నం , వివిధ గ్రామాల మస్జీద్ కమిటీ అధ్యక్షులు ఇమ్రాన్ మల్లరం, రావుఫ్ ఉమ్మెడ, షరీఫ్ రైతు ఫారం, పాషా బాద్గుణ, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**బిల్లులపై ప్రభుత్వం డిక్లరేషన్ ఇవ్వాలి**



**కల్వకుర్తి, విశాల భారతి:** గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు వెచ్చించిన పెండింగ్ నిధులను ప్రభుత్వం నిర్ణీత సమయంలో చెల్లించాలని కల్వకుర్తి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో సర్పంచులు కాంట్రాక్టు అవతారం ఎత్తరని, ఏ పని అయినా గత ప్రభుత్వం సర్పంచ్ల ద్వారానే చేయించిందని దీంతో సకాలంలో కొన్ని బిల్లులు రాక సర్పంచులు అనేక ఇబ్బందులు గురయ్యారని, మరికొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున పెండింగ్ బిల్లులను సర్పంచులకు ఈ ప్రభుత్వం సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు. సర్పంచులు కాంట్రాక్టర్లుగా మారి స్మశాన వాటిక, కంపోస్టు, రైతు వేదికలు తదితర పనులు చేసి సరైన సమయానికి ఎంపీలు పూర్తికాక బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో ఆయా పొలాల రిజిస్ట్రేషన్ జరిగే 0.5% గ్రామపంచాయతీలకు ఆదాయం వచ్చేదని ఈ పద్ధతిని కూడా తీసేయడం జరిగిందన్నారు. త్వరలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రాబోతున్నందున పెండింగ్ బిల్లుల చెల్లింపు పై ప్రభుత్వం ఓ డిక్లరేషన్ ఇవ్వాలని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎముక జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు.



## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ ని కలిసిన నాయకులు

**బాల్కొండ, విశాల భారతి:** ఎమ్మెల్సీగా ఇటీవలే నియామకమైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ గాంధీ భవన్ లో భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని నాయకులు మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావ్, నాయకులు రాజేశ్వర్, రాజు పాల్గొన్నారు.



## రెబీస్ నివారణ టీకాల కార్యక్రమం

**బాల్కొండ, విశాల భారతి:** పశు వైద్య, పశు సంవర్ధక శాఖ భీమ్‌గల్ ఆధ్వర్యంలో రేబీస్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జగన్నాథ్ చారి, భీమ్‌గల్ ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్ హాజరయ్యారు. ఇందులో భాగంగా గౌర్రెలలో నీలి నాలుక నివారణ టీకాలు, కుక్కలలో రెబీస్ నివారణ టీకాలు వారి సమక్షంలో వేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి జగన్నాథ్ చారి మాట్లాడుతూ రైతులతో పశు సంవర్ధక ద్వారా చేపడుతున్న స్కీమ్స్ గురించి వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న ఎన్ఎల్ఎం స్కీమ్ ప్రయోజనాలు రైతులకు ఎలా ఉపయోగపడుతుంది అనే అంశాన్ని తెలిపారు. అలాగే బ్యాంక్ ఖాతా కలిగిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వార రైతులకు రూ.1లక్ష 50వేల వరకు బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ భారత్, మండల పశు వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, సిబ్బంది నరేష్,సంతోష్ జయరాజ్, సుమన్,సుకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరుసు పండుగకు ఆర్థిక సాయం

**ఎంపీ బిబి పాటిల్**

**ఆర్మూర్, విశాల భారతి:** ఎల్లారెడ్డి, కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం దగ్గి అటవీ ప్రాంతంలోని పత్యం మాథలు దర్గా వద్ద ఉరుసు నిర్వహించడానికి ఆర్థిక సాయం చేయాలని ఎంపీని కోరగా వెంటనే ఆయన సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ద్వారా ఆర్థిక సాయం అందజేసారు. ఉరుసు ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని వారికి భోజన సదుపాయం చేయవలసి ఉంటుందని అందుకు తమకు ఆర్థికంగా ఆదుకోవాలని నిర్వాకుడు జలీల్ ఫోన్ ద్వారా బీబీ పాటిల్ కోరారు. వెంటనే స్పందించిన ఎంపీ మైనార్టీల విన్నపం మేరకు తన కార్యాలయంలో ఉన్న మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ద్వారా ఆర్థిక సాయం పంపించారు. ఈ కార్యక్రమంలో జంగం లింగం, బండ భాస్కర్, మైనార్టీ నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు



## హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలి

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్**

**చేవెళ్ల, విశాల భారతి:** పేద మధ్యతరగతి విద్యార్థులు చదువు కోసం వసతి పొందుతున్న సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం చేవెళ్లలోని ఆర్డిఓ సాయిరాంకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తాతల కాలం నాడు కట్టించినటువంటి ప్రభుత్వ సంక్షేమ వసతిగృహ భవనాలు పెచ్చులూడిపోతూ వర్షానికి నీరు కారుతున్నాయి అని అన్నారు. అలాంటి హాస్టల్స్ ని తొలగించి నూతన భవనాలు కట్టించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు గా డిమాండ్ చేశారు. అలాగే నీటి కొరతని పరిష్కరించాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకనుగుణంగా విద్యార్థులకు మేస్ చార్జీలు పెంచాలని పూర్తి స్థాయి వార్డన్స్ ని, వర్కర్స్ ని నియమించాలని అన్నారు. సంక్షేమ హాస్టల్లోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు, కొజ్జంకి జైపాల్ కార్యదర్శి బోజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షుడు నర్సింహా తదితరులున్నారు.



## మహాత్మునికి ఘన నివాళులు

**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తిలో మంగళవారం ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మహాత్మునికి ఘన నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్, అవోప సంఘాల ఆధ్వర్యంలో గాంధీజీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రామకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కలిమిచర్ల రమేష్, వాసవి క్లబ్ చిదిరే శ్రీనివాసులు, ఆవోపా సతీష్ గుప్తా ఆధ్వర్యంలో బస్టాండ్, గాంధీనగర్, బొక్కల కుంట, గ్రామపంచాయతీ, వాసవి క్లబ్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్య వైశ్య నాయకులు చిగుళ్లపల్లి శ్రీధర్, గోవింద శ్రీను, కల్వ మనోహర్, జూలూరు సత్యనారాయణ, కల్వ ఆంజనేయులు, యాద శోభన్ బాబు, దుగ్గి అశోక్, బిళ్ళకంటి వెంకటేష్ కొండూరు కృష్ణయ్య, దాచేపల్లి మనోహర్, వాస శేఖర్, గౌరయ్య, విజయ భాస్కర్, విజయ్ కుమార్, కిషన్, శంకర్ ,శీను, రాజేష్, రమేష్, శ్రీనివాసులు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ లో పీకేఆర్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వాహకులు చిరంజీవి వైద్య క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంగళవారం శాసనసభ్యులు ఇంటి పక్కన ఏర్పాటు చేసిన గుండే, జనరల్ ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 520 మందికి ఉచిత చికిత్సలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా జూకంటి లక్ష్మణ్ గుప్తా సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న దివ్యాంగులకు వీల్ చైర్ ను అందించారు. ఈ కార్యక్రమంలో పీకేఆర్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజ్ కుమార్, అధ్యక్షులు సాయికుమార్, సభ్యులు వెంకట్రావు, మహేష్ కుమార్, దశరథ్, జ్ఞానేశ్వర్ గౌడ్ చంద్రశేఖర్, లింగం తదితరులు పాల్గొన్నారు



## మండల సర్వసభ్య సమావేశం

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఎంపీపీ నల్ల సారిక రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు గత మూడు నెలల జరిగిన ప్రగతి నివేదికను జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, జరగబోయే అభివృద్ధి గురించి ఆయా శాఖల అధికారులు సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల సారిక రెడ్డి మాట్లాడుతూ.. రేపటితో సర్పంచుల పదవీకాలం అయిపోతున్న సందర్భంగా సర్పంచ్లందరికీ సత్కరించి మెమొంటో అందజేశామని, అలాగే తమ గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని అధికారులు వచ్చి సమీక్షించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతి, ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలను ప్రారంభించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి:** వెల్దండ మండల పరిధిలోని నారాయణ పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, వెల్దండ సిఐ సోమ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంజి నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.




# శక్తి సూపర్ షి పోస్టర్ ఆవిష్కరణ

**మాజీ ఎంపీ**

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ లోని మాజీ ఎంపీ నివాసంలో మాజీ ఎంపీ, టీపిసిసీ సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్ శెట్కర్ చేతుల మీదుగా శక్తి సూపర్ షి పోస్టర్ ని ఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో విద్య దేవిక శక్తి సూపర్ షి కోఆర్డినేటర్, సంగారెడ్డి డిస్టిక్ యూత్ కాంగ్రెస్ శివ, సుభాష్ పటేల్, sc సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారుతి కృష్ణ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని గుడి తాండలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, నూతన గాంధీ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్ భూపతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి ఇక్కడికి రావడం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, గాంధీ విగ్రహాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రతి కార్యక్రమం పేద మధ్యతరగతి ప్రజలకు అన్ని ఫలాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి, సర్పంచ్ సభవాత్ లింబ్యా నాయక్, ఉప సర్పంచ్ ఎంజ్యా నాయక్, కార్యదర్శి పెద్ది బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్,మోతిరం,మాజీ ఎంపీటీసీ మోహన్ లాల్, పుప్పాల సుభాష్,మనోహర్ రెడ్డి, చెలిమిల శ్రీనివాస్,పుర్య నాయక తండా ప్రజలు ,గుడి తండా నాయకులు, కారబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంద కృష్ణ మాదిగను సన్మానించిన వట్టేపు కిషోర్

**కల్వకుర్తి, విశాల భారతి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కల్వకుర్తి మండల బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టెపు కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సోమవారం రాత్రి ఊరుకొండ మండలంలోని గుడిగానీపల్లి గ్రామంలో బుద్ధుడు, అంబేద్కర్, పూలే, జగ్జీవన్ రావు విగ్రహాల ఆవిష్కరణలో బాగంగా మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బీమని వీరాస్వామి, టిఆర్ఎస్వి నాయకులు పులిజ్వల చంద్రకాంత్, యువ నాయకులు వట్టేపు గణేష్, బీమాని రాజేష్ తదతరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లె అభివృద్ధికి ప్రతీక

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్ పూర్ మండలంలో రూ. 5.72 కోట్ల లక్షల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**పటాన్ చెరు, విశాలభారతి:** దశాబ్ది కాలంలో పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు, పార్టీలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, గండిగూడెం, దాయార, వడక్పల్లి గ్రామాలలో ఐదు కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, యూజీడీలను ప్రారంభించారు. 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఐలాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో పాటు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానంధం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యానారాయణ, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు మల్లేష్, నితీశా శ్రీకాంత్, పట్నం నర్సమ్మ, భాస్కర్ గౌడ్, లలిత మల్లేష్, కృష్ణ, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం దమ్మన్న పేట గ్రామంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలక్షన్ సమయంలో దమ్మన్నపేట్ గ్రామంలో గాంధీ విగ్రహం కావాలని గ్రామ ప్రజలు కోరిన సందర్భంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గాంధీ విగ్రహం కట్టించి గాంధీ వర్ధంతి రోజున ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే గ్రామ ప్రజలు కోరిన విధంగా తమకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా రూరల్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, కిసాన్ రైతు అధ్యక్షులు ముప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, సర్పంచ్ కొండ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ సుభాష్, మనోహర్ రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, అన్ని రూరల్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, విడిసి సభ్యులు, యువకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి**

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం పీకేఆర్ ట్రస్ట్, లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసారు.



# గాంధీకి నివాళులు

**కాప్రా, విశాలభారతి:** మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో గల గాంధీజీ విగ్రహానికి కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వజనుల హితమే తన మతమని చాటిన మహాత్మా గాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితను స్మరించుకుని దేశ సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడు గాంధీజీ అని.. భారత పురోగమనానికి సదా ఓ దిక్సూచీలా నిలుస్తారని, లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఆటంకాలను లెక్క చేయకుండా ఎదుర్కొని. ఒక్కొక్కటి అధిగమిస్తూ విజయ తీరాలకు చేరాలనే స్ఫూర్తిని. గాంధీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సి ఉందన్నారు. గాంధీజీ ఆశయాల వెలుగులో ముందుకు సాగుతామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని, గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్, చిత్తనూరి శ్రీనివాస్, చంద్రమౌళి, సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్, నాల రమేష్, నాగమల్ల శ్రీనివాస్, చింత నర్సయ్య, నీల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోసల గొంతుక మూగబోయింది





**మందమర్రి టౌన్, విశాల భారతి:** ప్రజా కవి గద్దర్ జయంతి వేళ కవితా సంపుటి కవులు ఎందరో అయినా.. గాయకులు మరెందరో అయినా.. ఆ కవి హృదయం ఆకలిని తడుముతుంది. ఆ కవి అక్షరం పేదరికం వెతుకుతుంది. ఆ గానం కుల వివక్షతను కడిగేస్తుంది. ఆ గానం కోట్ల జనంలో చైతన్యం రగిలిస్తుంది. ఆయన ఆట బానిస జీవితాలను నిద్ర లేపుతుంది. తనువును తూటాలు చీల్చినా.. ఆ తణువున తూటా నిలిచినా.. ఆ గానం అసమానతలను పాడుతూ నిర్బంధాన్ని నిలదీస్తూ గోసల గొంతుకై ప్రశ్నిస్తుంది. అలలా జాలువారే ఆయన అక్షరాలు పేదల బతుకుల ఎత్తు పల్లాలను చూపుతుంది. ఆ కవి హృదయానికి ఎందరో ప్రేమికులు. ఆ గాయక గానానికి ఎందరో ప్రియులు. అందుకేనేమో ఆయన పాటంటే పరుగెత్తే వారు జనం. పేదల గోసలు పాడిన ఆ గొంతుక మూగబోయింది. పాటల పరిమిళం జల్లిన ఆ వృక్షం నేలకొరిగింది. తాడిత పీడిత ఆ జన గొంతుక జీర బోయింది. ఉద్యమానికి ఊపిరి పోసిన ఆ గానం ఊపిరిడిచింది. ఆకలి భాధలను అక్షరమై చాటే ఆ కవి హృదయం ఆగిపోయింది. ఆ తనువు నేలమ్మ ఒడినా నిద్ర బోతుంది. ఆ జన హృదయ కవి ఇపుడు మనందరి మధ్యలో లేడు. కానీ.. ఆయన చల్లిన అక్షరాలు మొలకెత్తుతున్నాయి. గానమై పాడుతున్నాయి. ఆయన ఆశయమై గొంతెత్తుతున్నాయి. ఆయన యాక్టర్ కాదు, నాయకుడు కాదు కానీ.. ఆయన అంతిమ యాత్రలో బండేనుక బండి కట్టి అన్నట్లుగా లక్షల జనం ఆయన తణువెంట నడిచు కన్నీళ్ళు పెట్టారు. అందుకేనేమో ఆయనను ప్రజాకవి అని పిలుస్తున్నారు. అందుకేనేమో ఆయన ఈ శతాబ్దపు యుగ పురుశుడయ్యాడు. మూగబోయిన గొంతులో రాగమెవరు తీసేదరో, జీర బోయిన గొంతులో జీవమెవరు పోసేదరో, జానపద జీవకణంలో జీవాక్షారాలెవరోనని, భావి తర కళా కిరణాలకు ప్రశ్నలు సంధించాడు గద్దర్. ఆయన రూపాన్ని చూడలేమేమో కానీ, గాన రూపమై మన మధ్యలో కదలాడుతూనే ఉన్నాడు. గద్ధర్ మరణానంతరం తొలి జయంతి జరుపుకుంటున్న వేళ గద్దర్ కు ఘన నీరాజనాలతో పేదల గోసల గానమా అంటూ జోహార్ తెలుపుతూ కవి రచయిత, జర్నలిస్టు విత్తనాల శ్రీనివాస్ రచించిన ఈ కవితలు గద్దర్ కు అంకితం.



# 76వ వర్ధంతి సందర్భంగా గాంధీకి నివాళులు

**నాచారం,విశాలభారతి:** మహత్మ గాంధి 76వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల్ దేవేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళలు అర్పించారారు. అయన మాట్లాడుతూ అహింస పరమోదర్భముగ,సత్యాగ్రహము తో భారత రాజ్యాన్ని సాధించారు. అని కొనిమన్నారు. ఈ కార్యక్రములు కార్పొరేటర్ తో పాటు బిఆర్ఎస్ నాయుకులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి నివాళులర్పించిన కార్పొరేటర్లు సింధు, పుష్ప



**పటాన్ చెరువిశాలభారతి:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఆయనకు ఘన నివాళులర్పించారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీ వద్ద మహాత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు గాంధీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన బాటలో నడవాలని కోరారు. కార్యక్రమంలో మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం

**కూకట్ పల్లి పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేసి హామీని నిలబెట్టుకుంటామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మంగళవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణులు బండి రమేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందజేస్తానని తెలిపారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.




# రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్
- సెంట్ మార్టిన్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు,
- ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన సదస్సు

**కూకట్ పల్లి, విశాల భారతి:** వాహనదారులు, పాదాచారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా మన గమ్యస్థానాలకు సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ అన్నారు. స్టేషన్ పరిధిలోని సెంట్ మార్టిన్ పాఠశాల విద్యార్థులకు, డ్రైవర్లకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత సమస్యలపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత, జీబ్రా క్రాసింగ్‌ల ప్రాముఖ్యత, స్టాప్ లైన్లలో వాహనాలను ఆపడం, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, క్లీనర్లు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




# చైతన్యపురి నూతన సీఐగా వెంకటేశ్వర్లు గౌడ్

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** చైతన్యపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా గుడిపూడి వెంకటేశ్వర్లు గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ కి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. సిఐ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం తో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, పేకాట, అక్రమ మద్యం విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.



# పౌరులు తమ తమ హక్కులను పొందాలి

**బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ మండల పరిధిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా నిమ్మజాతుల వారిని కించపరిస్తే చట్టరీత్యా శిక్షార్హులన్నారు. ప్రతి నెలాఖరులో ప్రతి మండలంలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, మతీన్, బాలానగర్ పోలీస్ ఏఎస్ఐ నర్సింహులు, ఆర్.ఐలు గాయత్రీ, శ్రీదేవి, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.




# పోస్టర్ ను ఆవిష్కరించిన బీజేపీ మల్క కొమరయ్య

**కంటోన్మెంట్ ,విశాల భారతి:** మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధి కుత్బుల్లాపూర్ క్రికెట్ గ్రౌండ్ లో ఈ నెల 31 01 2024 రేపు బీజేపీ నాయకులు మల్క కొమరయ్య నిర్వహించే ప్లే ఫర్ మల్కాజ్ గిరి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఈరోజు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం మహీంద్రా హిల్స్ లో గల బీజేపీ కార్యాలయంలో మీడియా సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఖేలో ఇండియా ప్రోగ్రాం ద్వారా అనేక మంది యువత ని వివిధ రకాల స్పోర్ట్స్ ను ప్రోత్సహించారు. ఈ పోగ్రం ద్వారా ఇప్పటివరకు 307 కొత్త స్పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ని అప్రూవ్ చేశారని దీని ద్వారా రీజనల్ ట్రైబల్ గేమ్స్ ని కూడా ప్రోత్సహించారు. అని క్రీడ రంగంలో అనేక అద్భుతాలను సాధించగలిగారని యువత ఎన్నో రకాలుగా రానించగలిగారు. మోదీ గారి కృషి తో ఆసియన్ గేమ్స్, ఒలోంపిక్స్ లో అనేక పథకాలను సాధించగలిగారని అనేక మంది మహిళలు కూడా క్రీడల్లో రానిచగలుగుతున్నారు అన్ని మోదీ స్ఫూర్తి తో మల్కాజిగిరి లో ఉన్న యువత నీ క్రీడ రంగం లో ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం అన్ని అన్నారు.



# ప్రతి కార్యకర్తకు అండగా ఉండాం

**ప్రతి గ్రామకార్యకర్తలతో ముచ్చటిస్తున్న మాజీ ఎమ్మెల్యే**

**కొందుర్గు,విశాల భారతి:** రాష్ట్రం మరియు నియోజకవర్గంలో అధికారంలోలేకపోయినంతమాత్రాన పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు నిరాశ చెందాల్సిన పనిలేదని స్థానిక మాజీశాసనసభ్యులు అంజయ్య యాదవ్ పార్టీ కార్యకర్తలతోఅన్నారు. రాజకీయాల్లోగెలుపోటములుసహజమేనని తొమ్మిది సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసి అద్భుతమైనఅభివృద్ధిని చూపించామని కొన్ని అనుకోని పరిస్థితులు ఓటమికి కారణమై ఆ ఓటమికి గల కారణాలను విశ్లేషించుకొని భవిష్యత్ లోజరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు నిరుత్సాహం చెందకుండా గెలుపు కొరకై ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మండలపరిధిలోని ఆగిర్యాల, పాత ఆగిర్యాల, లక్ష్మీ దేవి పల్లి,వెంకీర్యాల, తంగళ్లపల్లి, విశ్వనాథ్ పూర్, చేరుకుపల్లి,గంగన్నగూడ,చెక్కలోనిగూడ, కొందుర్గు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి గ్రామ గ్రామంలో అధికారంలో ఉన్నా లేకున్నా మేము సైతం అంటూ బిఆర్ఎస్ పార్టీకి నిరంతరంగా పనిచేస్తున్న అసలైన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమయంలో పార్టీ కృషి కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తలకు ప్రతి కర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత నారాయణ,రెడ్డి నర్సింలు,దర్గా రామచంద్రయ్య, ఆకులమాణయ్య ,జగదీశ్వర్ గౌడ్, సున్నాల శ్రీనివాస్, గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# పద్మవిభూషణ్ చిరంజీవిని కలిసిన పద్మశ్రీ గ్రహీతలు



మెగాస్టార్ చిరంజీవి.. హీరోగానే కాదు వ్యక్తిత్వంలోనూ నెంబర్ వన్. తనకు దేశంలోనే అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం గౌరవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిరంజీవిని సినీ, రాజకీయ ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే అన్నయ్య చిరంజీవి తీరే వేరు కదా.. అందరూ తన ఇంటికి వచ్చి విషెస్ చెబుతుంటే.. పద్మశ్రీ పురస్కార గ్రహీతలను తన ఇంటికి ఆహ్వానించారు. తెలంగాణకు చెందిన యక్షగాన కళాకరుడు గడ్డం సమయ్య, డాక్టర్. ఆనందచారి వేలును ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య 50 ఏళ్లుగా యక్షగాన కళాకారుడిగా 19వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. 1985లో నిర్వహించిన 'కీచకవధ' ప్రదర్శనలో కీచకుడి పాత్రలో గుర్తింపు తెచ్చుకున్నారు. 1994 తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రతిభ పురస్కారం, 1995లో తెలుగు విశ్వవిద్యాలయం వార్షికోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా కళారత్న పురస్కారం అందుకున్నారు. 2017లో తెలంగాణ ఆవిర్భావ పురస్కారం అందుకున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. యాదాద్రి ఆలయాన్ని సంపూర్ణంగా కృష్ణశిలతో చేపట్టిన పునర్నిర్మాణంలో డాక్టర్ ఆనందచారి వేలు కీలకంగా వ్యవహరించారు. ప్రధాన స్థపతి హోదాలో ఆయన రాతి శిల్ప రూపకర్తగా అహర్నిశలు కృషి చేశారు. అష్టభుజి మండప ప్రాకారాలు కాకతీయ, ద్రవిడ, చోళ శిల్పకళా రీతిలో తీర్చిదిద్దేందుకు కష్టపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని శిల్ప కళాశాలలో తొలిదశలో శిక్షణ పొంది, ప్రప్రథమంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని దేవాదాయ శాఖకు చెందిన స్థపతి హోదాలో పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అంతరించిపోతున్న చిందు యక్షగాన కళారూపానికి జీవం పోసినందుకు గడ్డం సమ్మయ్య గారికి పద్మశ్రీ పురస్కారం రావడం చాలా ఆనందకరమని చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కళారూపాలను, కళాకారులను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన కళలతో పాటు కళాకారులను కాపాడుకోవాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాజమండి రా గమజంరిగా జాన్వీ



'రాజమండి రాగమజంరి మా అమ్మ పేరు తెలవనోళ్లు లేరు మేస్త్రీ... కళాకార్ల ఫ్యామిలీ మరి.. నే గజ్జె కడితే నిదురపోదు నిండు రాతిరి...సోకులాడి స్వప్న సుందరి.. నీ మడత చూపు మాపటేల మల్లె పందిరి..రచ్చ రాజుకుందే మోపిరి.. నీవంక చూస్తే గుండెలోనే డీరి డిరీ` అన్న కుర్చీ మడత సాంగ్ అందుకోవాల్సిందే జాన్వీ కపూర్ ని ఇలా చూస్తుంటే. అమ్మడు ముస్తాబైన విధానం..పెర్ఫార్మెన్స్ తో అదే రేంజ్ లో అదరగొ ట్టినట్లు తెలుస్తోంది. 69వ ఫిల్మ్ ఫేర్ వేడుకల్లో భాగంగా బాలీవుడ్ బ్యూటీలంతా లైవ్ పెర్ఫార్మెన్స్ తో అలరించిన సంగతి తెలిసిందే. అందులో అంతిలోక సుందరి శ్రీదేవి స్వీట్ డాటర్ జాన్వీపూర్ కూడా స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇ చ్చింది. తనకు ఇష్టమైన పాటలన్నింటికీ డాన్స్ చేసి అమ్మడు ఆకట్టుకుంది. వాటిలో నుంచి లీకైన ఈ స్టిల్ చూస్తుంటే రాజమండ్రి రాగమంజరి... కళాకార్ల ఫ్యామిలీనే తలపిస్తుంది మరి. టాప్ టూ బాటమ్ అమ్మడు ధరించిన దుస్తుల్లో అంతే వేడి పుట్టిస్తున్నాయి. మిరుమిట్లు గొలిపే గులాబీ రంగు స్కర్ట్.. బ్లౌజ్ ప్రతీది జాన్వీలో మాస్ అప్పిరియన్స్ ని తీసుకొచ్చింది. అమ్మడి సిగ్నేచర్ స్టెప్పులు మాస్ బీట్ కి పర్ఫెక్ట్ గా మ్యాచ్ అయినట్లు కనిపిస్తుంది. ముఖంలో జాన్వీ ఎక్స్ ప్రెషన్స్..మూతి బిగింపు మాస్ లో విజిల్స్ వేయించేలా ఉంది. అయితే వేదికపై జాన్వీ బాలీవుడ్ ఐకానిక్ పాటలకు డాన్స్ చేసి మెప్పించింది. ఈ ఫోటోని ఇన్ స్టాలో షేర్ చేసి తన అభిప్రాయాన్ని కూడా పంచుకుంది. `నాకు చాలా ఇష్టమైన మరియు అత్యంత ప్రసిద్ధ హిందీ సినిమా క్వీన్స్ పాటలపై నృత్యం చేయడం నాకు ఎంత గొప్పగా..గర్వంగా అని పించింది. ఎంతటి గౌరవం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. జాన్వీ అభిమానులు చూసి అంతే ఆస్వాదిస్తున్నారు.

## మార్చి 8న 'భీమా'



మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా' ప్రమోషనల్ యాక్టివిటీస్ ఇటీవల మేకర్స్ ఫస్ట్ ఆఫర్‌ను లాంచ్ చేయడంతో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ ఆఫర్ వీడియో అందరినీ ఆశ్చర్యపరిచింది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. గోపీచంద్ రూత్ లెస్ పోలీసుగా కనిపించారు. ఫస్ట్ ఆఫర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. పోస్టర్ లో పోలీసు అవతార్‌లో ఫెరోషియస్ గా కనిపించారు గోపీచంద్. భీమా మహా శివరాత్రికి మార్చి 8న థియేటర్లలోకి రానుంది. పండుగ సెలవులు కలిసిరాబోతున్న మాస్ సినిమాకి ఇది పర్ఫెక్ట్ డేట్. ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## అందం రాశి పోసినట్లు...!

ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఈ అమ్మడు తెలుగు తో పాటు తమిళ ఇండస్ట్రీలో కూడా పలువురు యంగ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసి మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు కోలీవుడ్ కే ఎక్కువగా పరిమితం అవుతోంది. తెలుగు లో ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు, అదే సమయంలో యంగ్ హీరోలతో చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతున్నాయి. దాంతో ఈ అమ్మడు కోలీవుడ్ పై ఎక్కువ దృష్టి పెట్టింది. తాజాగా ఈ అమ్మడు బాలీవుడ్ వైపు కూడా అడుగులు వేసేందుకు ప్రయత్నాలు చేస్తుందా అని ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. బ్లూ కలర్ జీన్స్ లో విభిన్నమైన ఔట్ ఫిట్ తో రాశి ఖన్నా చూపరులకు కన్నుల విందు చేస్తుంది. రాశి అందం రాశి పోసినట్లుగా అందంగా ఉంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడం ద్వారా ముద్దుగుమ్మకు మరింత పాపులారిటీ లభించడం ఖాయం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్ ముద్దుగుమ్మల రేంజ్ లో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తున్న రాశి ఖన్నాను ముందు ముందు హిందీ సినిమాల్లో చూసే అవకాశాలు లేకపోలేదు అనిపిస్తుంది. కాస్త సీరియస్ గా ట్రై చేస్తే కచ్చితంగా రాశి ఖన్నాకు ఉత్తరాది నుంచి పిలుపు వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్త పర్చుతున్నారు.



## ఫిబ్రవరి 16న 'ఊరు పేరు భైరవకోన'



యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయాన్ని గౌరవిస్తూ, తెలుగు చలనచిత్ర పరిశ్రమ సంక్షేమం కోసం, మేకర్స్ మొదట ప్రకటించిన తేదీని మార్పు చేశారు. ఊరు పేరు భైరవకోన ఇప్పుడు ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే విషయాన్ని ప్రకటించడానికి మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కనిపించారు. అతని వెనుక హీరోయిన్స్ కనిపించారు.

## అంబాజీపేట మ్యారేజి బ్యాండు
## విజయం మీద పూర్తి నమ్మకంతో ఉన్నాం

హీరో సుహాస్



"కలర్ ఫోటో", "రైటర్ పద్మభూషణ్" సినిమాలతో యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు సుహాస్. కంటెంట్ ఓరియెంటెడ్ గా వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకున్నారు. సుహాస్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" ఫిబ్రవరి 2వ తేదీ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు దుశ్యంత్ కటికినేని రూపొందించారు. ఇవాళ జరిగిన ఇంటర్వ్యూలో "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీ హైలైట్స్ చెప్పారు హీరో సుహాస్. గతేడాది ఫిబ్రవరిలో రైటర్ పద్మభూషణ్ రిలీజై మంచి సక్సెస్ అందుకుంది. ఈ ఫిబ్రవరికి "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమా కూడా విజయం సాధిస్తుందనే నమ్ముతున్నాం. ఈ మధ్యే బాబు పుట్టాడు. మంచి జరుగుతుందనే అనిపిస్తోంది. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" సినిమాకు ఎక్కువ రోజులు ప్రిపేర్ అయ్యాం. బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నా. కథలో బాగా కనెక్ట్ అవ్వాలని అనుకున్న సీన్స్ ప్రాక్టీస్ చేశాం. రెండు సార్లు గుండు గీయించుకున్నా. అలా రెండేళ్ల పాటు ఈ ప్రాజెక్ట్ ను నమ్మి కష్టపడ్డాం. మా నమ్మకం, రెండేళ్ల కష్టం సక్సెస్ రూపంలో మంచి ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. అమలాపురం, అంబాజీపేటలో షూటింగ్ చేశాం. నాకు అక్కడి వాతావరణం, స్లాంగ్ గురించి తెలుసు. ఆ ఏరియాల్లో నాకు ఫ్రెండ్స్ ఉన్నారు. టైమ్ దొరికితే ఫ్రెండ్స్ తో అక్కడి ఏరియాలకు వెళ్తుంటాను. దుశ్యంత్ రాసిన కథ నన్ను కదిలించింది. అప్పుడు లాక్ డౌన్ టైమ్ కాబట్టి చాలాసార్లు స్క్రిప్ట్ చదువుకుని ఏ పాయింట్స్ బాగున్నాయో డిస్కస్ చేసేవాళ్లం. గుండు చేయించుకోవాలి అంటే కథ మీద నమ్మకంతో ఓకే అన్నాను. మా టీమ్ అంతా స్క్రిప్ట్ మీద నమ్మకంతో వర్క్ చేశాం. ఈ కథలో జరిగిన ఇన్సిడెంట్స్ నేను రియల్ లైఫ్ లో చూడలేదు గానీ మా డైరెక్టర్ చూసిన సంఘటనలు కథలో సగం వరకు ఉంటాయి. తను చూసినవి, తనకు లైఫ్ లో జరిగిన కొన్ని సందర్భాల స్ఫూర్తి ఈ కథలో ఉంది. మిగతాది సినిమాటిక్ లిబర్టీ తీసుకుని చేశాడు. "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" 2007 లో జరిగే కథ. ఈ సినిమా కథ ఇంటర్వెల్ ఇరవై నిమిషాల ముందు వరకు సరదాగా సాగుతుంది. అక్కడి నుంచి ఒక హైలోకి వెళ్తుంది. ఇంటర్వెల్ వరకు చూశాక సినిమా బాగా చేశారని ఫీల్ అవుతారు. ఆ తర్వాత మూవీ ఎమోషనల్ గా ఫీల్ తో సాగుతుంది. ఇప్పటిదాకా నేను చేసిన సినిమాలు సరదాగా సాగుతుంటాయి. కలర్ ఫొటోలో ఎమోషన్ కూడా ఉంటుంది. కానీ ఈ సినిమాలో హై ఎమోషన్ ఉంటుంది. రేపు సినిమా చూశాక ఇంత ఎమోషనల్ గా ఎలా నటించారని మీరే అడుగుతారు.

## ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా గేమ్ ఆన్




కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈ చిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చేసిన మాసివ్ ప్రమోషన్స్‌లో మూవీ టీమ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో గ్రాండ్‌గా ప్రీ గేమ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మాత వివేక్ కూచిభొట్ల, నటుడు శివ బాలాజీ హాజరయ్యారు. నిర్మాత వివేక్ కూచిభొట్ల ఈ మూవీ రిలీజ్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం బిగ్ టిక్కెట్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. "ఈ సినిమా నేను చూశాను. మంచి కాన్సెప్ట్ తో చాలా బాగా తీశారు. ఫస్ట్ టైం డైరెక్టర్ లా ఎక్కడా అనిపించలేదు. ప్యాక్డ్ స్క్రీన్ ప్లే తో రూపొందించారు. హీరో గీతానంద్ పర్ఫామెన్స్ బాగా చేశారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నా" అని అన్నారు. మరో గెస్ట్ గా హాజరైన శివ బాలాజీ మాట్లాడుతూ.."నేను ఇండస్ట్రీకి రావడానికి మూల కారణం హీరో, డైరెక్టర్ నాన్న కుమార్ గారే కారణం. వీళ్ళిద్దరినీ నేను చిన్నప్పటినుంచి చూస్తున్నాను. దయానంద్ ఫస్ట్ టైం డైరెక్షన్ చేసినట్టు అనిపించలేదు. ఎంతో అనుభవం ఉన్నవాడిలా ప్రతి విషయాన్ని డీటెయిల్ గా చూపించాడు. గీతానంద్ పేరు వెనుక కూడా ఒక స్టోరీ ఉంది. గీతా ఆర్ట్స్ సంస్థను చూసి ఆయనకు వాళ్ళ నాన్న ఈ పేరు పెట్టారు. గీత ఆర్ట్స్ ఎంత సక్సెస్ అయిందో గీతానంద్ కూడా సక్సెస్ ఫుల్ హీరోగా కొనసాగుతాడని నమ్మకం ఉంది. నేహా సోలంకి బాగా నటించింది. టెక్నీషియన్స్ పరంగా కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ అందరూ బెస్ట్ ఇచ్చారు. ఫిబ్రవరి 2న రిలీజ్ అవుతున్న ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు. డైరెక్టర్ దయానంద్ మాట్లాడుతూ.."సినిమా అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నా. ఈ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. స్క్రీన్ ప్లే, విజువల్స్ మ్యూజిక్ పరంగా అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకున్నాం. మా ప్రొడ్యూసర్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాను ప్రేక్షకులు గెలిపిస్తారని నమ్ముతున్నాం" అని అన్నారు.

## ఫిబ్రవరి 23న మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా



ఈ నగరానికి ఏమైంది, మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాందించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం. అయితే తాజాగా ఈ నగరానికి ఏమైంది చిత్రంలో అతని పాపులర్ డైలాగ్ అయిన మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా టైటిల్‌తోనే అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతుంది. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకపంపై తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌తో పాటు చిత్ర విడుదల తేదిని సోమవారం ప్రకటించారు మేకర్స్. ఫిబ్రవరి 23న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హాస్యనటుడిగా, సహాయ నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న అభినవ్ గోమఠం లోని కొత్త కోణాన్ని, నటుడిలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూస్తారు. అన్నిభావోద్వేగాల మేళవింపుతో లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఆకట్టుకునే విధంగా వుంటుంది. కొత్తదనంతో కూడిన ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది. త్వరలోనే టీజర్‌ను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.